

2వ పేజీలో...

ఇండిపెండెంట్‌గా

# బరిలోకి జలగం

## కొత్తగూడెం నుంచి పోటీ

**కొత్తగూడెం, అక్టోబర్ 15 – ప్రభాతవార్త:**
జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే జలగం వెంట్రావ్.

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 16, అక్టోబర్ 2023 16 పేజీలు

# కారులో.. కలకలం



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం**
ఖమ్మం కేంద్రంగా కారు పార్టీలో కలకలం రేగింది. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావును నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకున్న మరుసటి రోజే బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మంలో పలువురు కార్పొరేటర్లు తుమ్మలతో భేటీ అవడం తీవ్ర చర్చానీయాంశమైంది. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఇప్పటికే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయగా ఆయనతో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడం కారు పార్టీ నేతలను తీవ్ర కలవరానికి గురి చేసింది.

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరగణమంతా మళ్లీ ఒకే గూటికి చేరుతోంది. టిడిపి, కాంగ్రెస్ పార్టీలలో కొనసాగిన తుమ్మల జిల్లాతో పాటు ఇటు ఖమ్మంలోనూ అనుచరగణాన్ని కలిగి ఉన్నారు. కాగా తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరుపున ఖమ్మం నుండి పోటీ చేయబోతున్న తరుణంలో తుమ్మలను తమ రాజకీయ గురువుగా భావించే పలువురు నేతలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి ఆయనతో కలిసి నడవబోతున్నారు. ఆదివారం ఖమ్మం కేంద్రంగా చోటుచేసుకున్న పరిణామాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనమవుతున్నాయి.

**బీఆర్ఎస్‌ను వీడిన తుమ్మల అనుచరగణం**
**బాలసానితో సహ పలువురు కార్పొరేటర్లతో తుమ్మల భేటీ**

## బీఆర్ఎస్‌కు బాలసాని బైబై

### కాంగ్రెస్ కండువా కప్పిన రేవంత్‌రెడ్డి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న బాలసానిని తప్పించి మరో నేత తాతా మధును నియమించడం పట్ల



2వ పేజీలో...

# అజయ్ అలర్ట

- బిఫాం తీసుకొని హుటాహుటిన ఖమ్మంకు..
- కార్పొరేటర్లతో అత్యవసర సమావేశం
- పార్టీ మారే ప్రసక్తే లేదని నేతల ప్రకటన

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం**
ఖమ్మంలో ఆదివారం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అలర్ట్ అయ్యారు. పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు నడుం బిగించారు. అసెంబ్లీ అభ్యర్థులకు పార్టీ అదినేత ఆదివారం హైదరాబాద్‌లో బి ఫాంలు అందజేయగా ఆ సమావేశానికి వెళ్లిన మంత్రి అజయ్ హుటాహుటిన తిరిగి ఖమ్మం చేరుకున్నారు.

2 లో..



# ఇదేం సెంట్రల్ లైటింగ్

- రూ.23 కోట్ల మంజూరీ పనులిలాగేనా
- డివైడర్ రాళ్ళను తిరస్కరించిన ఆర్అండ్‌బి
- విద్యుత్-ఆర్‌డబ్ల్యుఎస్ ల నిధుల సంగతేంది
- డ్రెయిన్ మినహాయించేందుకు అఖిలపక్షం
- నిధుల లేమితో కాంట్రాక్టర్ అవస్థలు
- ఎంఎల్ఎ ఆశయం నెరవేరేనా

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
నెలలు గడుస్తున్నాయి తప్ప.,అశ్వారావుపేట పట్టణ సుందరీకరణ మాత్రం ఒక్కడుగు ముందుకు పడడంలేదు. సర్కార్ దీనికోసం ఏకంగా రూ.23కోట్లకు పైగా గ్రాంటు ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 9 వ తేదీన జిఓ జారీ అయినా ఈరోజు దాకా మోక్షం లేకపోవడంతో.,పట్టణ ప్రజలంతా " ఇది అయ్యేదా పెట్టేదా " అంటూ నొసలు చిట్లిస్తున్నారు. పెరిగిన రద్దీ కారణంగా ఇటు భద్రాచలం-అటు జంగారెడ్డిగూడెం-ఖమ్మం ప్రధాన మార్గంలో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు.



8వ పేజీలో...

# గులాబీలో గుబులు



2 లో..

- -ఎన్నికల వేళ తెల్లానికి తలనొప్పి
- -గ్రూపు రాజకీయాలతో సతమతం
- -ఓ వర్గానికి ప్రాధాన్యతనిస్తున్న ఇంచార్జి
- -కింది స్థాయి నేతల్లో అసంతృప్తి
- -కేడర్‌ను సమన్వయ పరచడంలో విఫలం
- -ప్రచారానికి దూరంగా కొందరు నేతలు
- - మసకబారుతున్న గులాబీ పార్టీ

**చర్ల, ప్రభాతవార్త :**
ఎన్నికల సమయంలో గులాబి పార్టీలో గ్రూపు రాజకీయాలు గుబులు పుట్టిస్తున్నాయి. గత ఎన్నికల్లో గులాబి ఓటమికి పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగానే ఓటమి చెందారన్నది ఆ పార్టీకి మింగుడుపడని విషయం మారింది. గత తప్పిదాలను పక్కకు నెట్టి ఈదఫా భద్రాద్రి గడ్డపై గులాబి జెండా ఎగురవెయ్యాలని ఆశిస్తున్నా బిఆర్ఎస్ పార్టీ గత చేదు అనుభవమే మరళా పునరావృతం అయ్యే పరిస్థితి నెలకొననుందా అన్న సందేహం వ్యక్తం అవుతుంది. నేడు పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరును చూస్తుంటే మొన్నటి మొన్న పార్టీని వీడి మరళా సొంత గూటికి చేరిన తెల్లం వెంకట్రావుకు అధిష్టానం సీటు నియోజకవర్గ

# కారులో కలకలం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదివారం ఢిల్లీ నుండి నేరుగా ఖమ్మం చేరుకున్న తుమ్మల నాగేశ్వరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి తొలుత బాలసాని లక్ష్మీనారాయణ ఇంటికి చేరుకున్నారు. అంతకు ముందే బాలసాని బీఆర్ఎస్‌కు రాజీనామా లేఖను కూడా పంపించారు. బాలసానితో మాట్లాడిన అనంతరం ముగ్గురు నేతలు కలిసి బీఆర్ఎస్ కార్పొరేటర్ కమర్తపు మురళి ఇంటికి వెళ్ళగా అక్కడే మరో నేత చావా నారాయణ కూడా ఉండటం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

అదలా ఉండగా ఆదివారం రాత్రి హుటాహుటిన హైదరాబాద్ వెళ్లిన నేతలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పటికే బాలసానితో పాటు మరో ఇద్దరు నగర నేతలు కాంగ్రెస్‌లో చేరగా ఈ సంఖ్య పదుల్లో ఉండబోతుందని తుమ్మల అనుచరులు ఘంటాపదంగా చెబుతున్నారు.

## బీఆర్ఎస్‌కు బాలసాని బైబై

గత కొంతకాలంగా అసంతృప్తితో రగిలిపోతున్నారు. బాలసానిని బుజ్జగించడానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేసిన ప్రయత్నాలు కూడా ఫలించకపోవడంతో మంత్రులు కేటీఆర్,హరీష్‌రావు కూడా ఆయనతో మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. మరోవైపు బాలసాని లక్ష్మీనారాయణకు రాజకీయ గురువుగా ఉన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరడంతో పాటు ఖమ్మం అసెంబ్లీ సీటు కూడా తుమ్మలకే దక్కిన నేపథ్యంలో తుమ్మలతో కలిసి నడవడానికే బాలసాని నిర్ణయించుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావుతో గత కొంతకాలం నుండే టచ్‌లో ఉన్న బాలసాని సమయం చూసుకొని ఆదివారం అధికారికంగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు తన రాజీనామా లేఖను పంపారు. అదలా ఉండగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆదివారం బాలసాని ఇంటికి వెళ్లి ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన బాలసాని కాంగ్రెస్‌లో చేరడానికి అంగీకరించడంతో పాటు సదరు నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## ఇండిపెండెంట్‌గా బరిలో 'జలగం'

**(మొదటి పేజీ తరువాయి..)**

2018లో రెండోసారి పోటీ చేయగా మాజీ మంత్రి, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై పరాజయం పాలయ్యారు. ఓటమి తర్వాత కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాలకు జలగం కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. అప్పుడప్పుడ కొత్తగూడెం నియోజకవర్గానికి వసూనత తన అనుచర వర్గీయులను కలిసి పోతుండేవారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు తన అనుచరవర్గంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కొత్తగూడెం నుంచి భారీ కార్ల రానయలీతో దమ్మపేట మండలంలోని పట్వారీ గూడెంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి విషయంపై ప్రకటన కూడా చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర రాజకీయాల్లో శూన్య పరిస్థితి నెలకొంది. భవిష్యత్తులో తన రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తానని అన్నారు. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి తన అనుచర వర్గంతో అంతర్గతంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలకు ముందు ఆయన జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలలో ఏదోక పార్టీలో చేరి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ప్రచారం సాగింది. ఈ ప్రచారాన్ని కొట్టిపారేసేలా ఆయన ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగాలని ఆయన అనుచరులకు సంకేతాలు ఇవ్వడంతో జలగం వెంకట్రావ్ కొత్తగూడెం బరిలో దిగేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. జిల్లాలోని కొత్తగూడెం రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి ఎన్నికల ప్రక్రియ చేపట్టేందుకు ఎన్నికల కమీషన్ ఇపనపటికే షెడ్యూల్ ప్రకటించిన నేపద్యంలో కొత్తగూడెం జనరల్ స్థానం నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. దీంతో కొత్తగూడెం రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే çజలగం వెంకట్రావ్ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఆయన అనుచర వర్గానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. కొత్తగూడెం జనరల్ స్థానం నుంచి హేమాహేమీలు అభ్యర్థులుగా రంగంలోకి దిగనుండటంతో కొత్తగూడెం రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి.



# అజయ్ అలర్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు బాలసాని లక్ష్మీనారాయణ, కమర్తపు మురళి, చావా నారాయణలతో ఆదివారం భేటీ అయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మరి కొందరు కార్పొరేటర్లు సైతం కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ విస్తృత ప్రచారం జరిగింది. హైదరాబాద్ నుండి ఖమ్మం చేరుకుందే తడవుగా కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన అజయ్ అసంతృప్తి నేతల విషయమై ఆరా తీశారు. కాగా సమావేశానికి కార్పొరేటర్లు, నేతలు, తాము సిఎం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామని అజయ్‌కుమార్‌కు అండగా ఉండి మరోసారి ఖమ్మంలో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ సైతం చేశారు. తాము బీఆర్ఎస్‌ను వీడబోతున్నట్లు వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ కార్పొరేటర్లంతా కలిసి ఒక బలమైన సంకేతాలిచ్చేలా గ్రూప్ ఫోటోను సైతం మీడియాకు విడుదల చేశారు.



# గులాబీలో గుబులు

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యాప్తంగా అధిష్టానంపై తిరుగుబాట ఎగురవేశారు. పార్టీ నాయకుల్లో క్రిందిస్థాయి కేడర్ నెలకొన్న అసంతృప్తిని చల్లార్చి తెల్లం గెలుపు బాటలు వెయ్యాలని ఖమ్మం ఎంఎల్‌సీ తాతా మధుకు ఇంచార్జీ బాధ్యతలు ఇవ్వడంతో పార్టీలో వర్గపొరు మరింత తారాస్థాయికి చేరింది. పార్టీ వీడిన నేతకు టికెట్ ఇవ్వడమే కాకుండా ఇన్నాళ్లు నియోజకవర్గానికి అన్నీ తానై నడిపిస్తున్న బాలసాని ఎన్నికల వేళ పక్కన పెట్టడం అగ్నికి ఆజ్యం పొసినట్లు అయ్యింది అధిష్టానం తీరు. అసలే తన వర్గానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్యకు సీటు కేటాయింపు చెయ్యకపోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన గళం వినిపిస్తున్న పార్టీ కేడర్‌కు బాలసాని తప్పించి తాత మధుకు బాద్యతలు ఇవ్వడంతో పార్టీలో అంతర్గత విబేదాలు ముదిరాయి గులాబి పార్టీలో నెలకొన్న విబేదాలు సద్దుమణిగించి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి తెల్లం గెలుపు బాటలు వెయ్యాలని అధిష్టానం సూచనలో ఇక్కడకు వచ్చిన ఎంఎల్‌సీ తాతా మధుకు పార్టీలో నెలకొన్న విబేధాలను సద్దుమణిగించడం పెద్ద సమస్యగా మారింది.

### -ఎన్నికల వేళ తెల్లానికి తలనొప్పి

గత ఎన్నికల్లో గెలుపు సునాయాశం అనుకున్నా వర్గపోరు కారణంగా ఒడిపోయామనే బావన ఆయనలో ఉంది. ఈసారి ఎలాగైన గెలుపే లక్షంగా పనిచెయ్యాలని నియోజకవర్గ వ్యాప్తంగా కలియ తిరుగుతూ కేడర్‌లో జోష్ నింపుతూ సమావేశాలు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేస్తున్నారు. మరో పక్క అసంతృప్తి నేతలను బుజ్జగింపులు చేస్తు పార్టీ కోసం పనిచెయ్యాలని సూచిస్తున్నారు. తెల్లం చేసిన ప్రయత్నాలలో కొందరూ సరే అని తిరుగుతన్నా బయటకకే అలా పని చేసినట్లు కనపిస్తున్నారు, కాని లోలోపల అసంతృత్తిని వీడటం లేదు. వీటన్నటినీ సమన్వయం చెయ్యడంలో తెల్లానికి తలనొప్పిగా మారింది.

### -గ్రూపు రాజకీయాలలో సతమతం

గులాబీ పార్టీలో గ్రూపు రాజకీయాలు కొత్తేమికాదు. నియోజకవర్గ పరిధిలో భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో పార్టీ కేడర్‌లో తీవ్ర అసంతృత్తులు నెలకొన్నాయి. భద్రాచలంలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ మరో వర్గాన్ని పక్కన పెడుతున్నారు. మొదట నుండి పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని ఇటీవల వచ్చిన వారికి ప్రాధాన్యత ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే తాము పనిచేయలేమని, ఇటీవల భద్రాచలం పట్టణంలో జరిగిన సమావేశంలో పార్టీలోని ముఖ్యనేతలు ఎంఎల్‌సీ ఎదుట తమ బాధను వెళ్లగగ్గటం విశేషం, తెల్లం వెంకట్రావు సొంత మండలం దుమ్ముగూడెంలో ఆయనకు పెద్దగా వ్యతిరేఖత లేనప్పటికీ అందరిని సమన్వయం చేస్తే ఇక్కడ ఆయనకు కాస్తా మెరుగ్గానే ఉంటుంది. చర్ల మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పార్టీ మీటింగ్‌లో అందరూ కలిసి కనిపించినా అసంతృత్తి జ్వాలలు ఉన్నాయి. ఇక్కడ రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికివారే ప్రచారం చేస్తున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు అందరినీ సమన్వయం చేసే క్రమంలో గత వ్యతిరేక వర్గాన్ని దెగ్గరకు తీయడం పార్టీలోని ముఖ్యనేతలకు ~చించడంలేదు. నిన్నటి వరకు వేరే కుంపటి పెట్టిన వారిని దెగ్గరకు తీయడం ఏంటని అధ్యక్షుడిపై గరంగరంగా ఉన్నారు. దీంతో డిసిఎంఎస్ చైర్మన్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మరో వర్గంగా ఏర్పడి తెల్లం గెలుపుకు ప్రచారం చేస్తున్నారు. మండల పార్టీలో నెలకొన్న విబేధాలు కార్యకర్తలకు మింగుడపడటం లేదు. ఒక వర్గం ఏర్పాడి ప్రచారం చేస్తున్న వారిపై అధ్యక్ష వర్గం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధు, అభ్యర్థి వెంకట్రావులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వెంకటాపురం మండలంలో పార్టీ అధ్యక్షుడికి మరో నేతకు పొసగడం లేదు. ఓ వర్గానికి చెందిన నేత తన సామాజిక వర్గానికి చెందిన వారిని వెంటేసుకొని తిరుగుతూ ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది. తెల్లం గెలుపు కోసం సొంత డబ్బులు ఖర్చుపెట్టి పనిచేస్తా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎంఎల్‌సీ సాక్షిగా జరిగిన పార్టీ అంతర్గత సమావేశంలో వర్గపోరు మరింత బహిర్గతం అయ్యింది. వాజేడు మండలంలో అదే పరిస్థితి నెలకొంది. పార్టీ మండల అధ్యక్షుడి పొకడలు ముఖ్యనేతలకు మింగుడు పడటం లేదు. పార్టీ కార్యక్రమాల్లో అందరిని సమన్వయం చెయ్యడంలో విఫలం అవుతున్నారు. మెజారిటీ సభ్యులు ఓటు బ్యాంక్‌ను ప్రభావితం చేసే ఓ సామాజిక వర్గం ఆయనపై వ్యతిరేఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలో నెలకొన్న విభేదాలను తగ్గించి అందరిని సమన్వయ పరచడం ఎన్నికల ఇంచార్జికి, అభ్యర్థి తెల్లం వెంకట్రావుకి తలకు మించిన భారంగా మారింది.

### -ఓ వర్గానికి ప్రాధాన్యతనిస్తున్న ఇంచార్జి..?

నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నేతలను కేడర్‌ను సమన్వయం చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేసి భద్రాద్రి గడ్డపై గులాబి జెండా ఎగుర వెయ్యాలని లక్షంతో బీఆర్ఎస్ అధిష్టానం ఎంఎల్‌సీ తాతా మధుకు బాధ్యతలు అప్పగించింది. నియోజకవర్గ వ్యాప్తంగా కలియ తిరుగుతూ అన్ని మండల కమిటీలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో నెలకొన్న వర్గ పోరు సమన్వయ పరచటం ఇప్పటివరకు కాస్తా విఫలం అయ్యారనే సంకేతాలు ఆ పార్టీ కేడర్ నుండే వినిపిస్తుంది. నియోజకవర్గంలోని తన సామాజిక వర్గానికి చెందిన నేతలకు ఆయన అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, వారి మాటలనే నమ్ముతున్నారని అప్పుడే గుసగుసలు మొదలయ్యాయి. ఇంచార్జి అంటే అందరికీ ఒకే రకమైన ప్రాధాన్యత ఇవ్వాలి కాని ఇలా తన సామాజిక వర్గానికి చెందిన నేతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం పార్టీ కోసం కష్టపడే నాయకుల మాటలు పెద్దగా పట్టించుకోకపోవడం పార్టీలోని కొందరు ముఖ్యనేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న అంతర్గత భేదాభిప్రాయలు ఓటు బ్యాంక్ పడే ప్రమాదం ఉంది. ఎన్నికలకు ఇంకా నెల పదిహేను రోజులు మాత్రమే ఉండగా ఇంచార్జి పార్టీ నేతలను సమన్వయ పరచకపోవడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. పార్టీలో నెలకొన్న విబేదాలను అసంతృప్తులను చల్లార్చి అందరినీ సమన్వయ పరుస్తూ ముఖ్యులకు ప్రాధాన్యతనిచ్చి ఇప్పటివరకు ప్రచారానికి దూరంగా ఉన్న నాయకులను బుజ్జగించి కదనరంగంలోకి దింపుతే తెల్లం గెలుపు ఖాయం అవుతుంది. అలా కాదని ఇదే పరిస్థితి కొనసాగితే భద్రాద్రి గడ్డపై గులాబి మరోసారి మసకబారటం ఖాయం..

### -కాంగ్రెస్ గూటికి గులాబీ నేతలు

మాజీ ఎంఎల్‌సీ బాలసాని లక్ష్మీనారాయణ గులాబి పార్టీని వీడి హస్తం పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో గులాబి పార్టీకి పార్టీకి ఎదురీత తప్పదేమో అన్న సదేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇన్నాళ్లు నియోజకవర్గానికి అన్నితానై నడిపించిన బాలసాని వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వకపోవడంతో అసంతృప్తిగా ఉన్న నేతలకు పుండుమీద కారం చల్లింది. బీఆర్ఎస్ అధిష్టానం భద్రాద్రి అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను ఆయనను తప్పించడంతో పార్టీపై తిరుగుబావుట ఎగురవేశారు. ఇదే అదునుగా బావించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాజీ మంత్రి తుమ్మల చక్రం తిప్పారు. బాలసానితో చర్చించి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో వారిద్దరి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మం, భద్రాద్రి నియోజకవర్గాలలో తన కంటు ప్రత్యేక కేడర్‌ను సొంతం చేసుకున్న ఆయనకు అనుచరగణం పెద్ద సంఖ్యలోనే ఉంది. వారందరిని ఒక్క తాటిపైకి తెచ్చి భారీ చేరికలకు సన్నాహలు చేస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే సాక్షాత్తు ఉమ్మడి జిల్లా మంత్రికి తెల్లానికి పరాభావం తప్పదని రాజకీయ విశ్వేషకులు అంచనా వేస్తున్నారు.

# బిఆర్ఎస్ మానిఫెస్టోపై సంబరాలు



దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : రైతులకు, సామాజిక ప్రజలకు, మహిళలకు, దళితులకు , మీడియాకు బిఆర్ఎస్ పార్టీ మానిఫెస్టోలో సరైన స్థానం కల్పించి ఆర్థిక లబ్ది చేకూరే విధంగా ఎన్నికల మానిఫెస్టో విడుదల చేయడం పట్ల ,అదే విధంగా అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు మరలా బిఆర్ఎస్ పార్టీ తరపున బిఫారమ్ అందదించడం పట్ల స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం టపాసులతో సంబరాలు చేసుకున్నారు. పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రగతి భవన్‌లో ప్రవేశపెట్టిన ఎన్నికల మానిఫెస్టో సామాజిక ప్రజలందరికీ చేయుతగా ఉందన్నారు. అలాగే కెసిఆర్ భీమా ,ప్రతి ఇంటికి ధీమా పధకం ద్వారా ప్రతతి ఒక్కరూ లబ్బిపొందవచ్చునన్నారు. తెల్లరేషన్ కార్డు దారులకు కెసిఆర్ ఆరోగ్య రక్ష క్రింద 15 లోల వరకు ఉచిత వైద్య సధుపాయం ఎంతో మేలుగా ఉందన్నారు. ఆసరా, వృద్దాప్య ఫించను దారులకు ఫెంచను 3116 లే చేయడం తో పాటుగా ప్రతతి సంవత్సరం 500 చొప్పున పెంచుకుంటూ రాబోయే 5 సంవత్సరాలలో ఫెంచను ప్రతి ఆసరా దారునికి 5వేల వరకు వచ్చేలా మానిఫెస్టో ఉందన్నారు. వికలాంగులకు కూడా నేరుగా 6 వేలవరకు వచ్చేవిధంగా తొలుత 1000 లు పెంచి ఆపై ప్రతి సంవత్సరం పెంచే యో.నలో ఉందన్నారు. ఇలా ప్రతి ఒక్కరికి గృహ లక్ష్మీ పథకం అమలు, డబుల్ బెడ్ రూం ఇళ్ళ అందజేత, స్వంత ఇంటికలను సాకారం చేసే దిశగా బిఆర్ఎస్ ప్రణాళిక ను రూపొందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యా లవెంకటేశ్వరరావు,పట్టణ నాయకులు యార్లగడ్డ బాబు, మందలపల్లి యంపిటిసి దేవరపల్లి అజయ్ కుమార్, అబ్దుల్ జిన్నా, పగడాల రాంబాబు,పండూరి వీరబాబు, కొత్తపల్లి రవికుమార్, యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో యున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవములు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభం అయ్యాయి. పట్టణానికి చెందిన ప్రముఖ వేధపండితులు చామర్తి విజయమారుతీ శర్మ అమ్మవారికి లలితా బాల త్రిపురసుందరీ అలంకరణ కు భక్తి శ్రద్దలతో చేయూతనందించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. అమ్మవారి పారాయణ, కలశ పూజ, సహస్ర నామ స్తోత్రములు అయ్యప్ప ఆలయ పూజారీ శ్రీ అవినాష్ పండిట్ చేతుల మీదుగా అయ్యప్ప ఆలయకమిటీ ఛైర్మన్ పసుమర్తి రామభద్రరరావు నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, మహిళలకు కలశ పూజలు, కుంకుమ పూజలు,నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటితో పాటుగా మాలాధరణ చేసిన అయ్యప్ప స్వామి భక్తులకు, దుర్గా మాతా మాలాధరణ చేసిన దుర్గమ్మ భక్తులకు ప్రతి నిత్యం 40 రోజుల పాటు ఉచిత బిక్ష వసతి ఏర్పాటు చేసినట్లు ఆలయకమిటీ ఛైర్మన్ తెలిపారు.సామాన్య భక్తులకు ఇప్పటికే గత నాలుగు నెలలు నుండి ప్రతి శుక్రవారం



అన్నదానం జరుగుతుందన్నారు. ప్రతి వారం దాదాపుగా 500 నుండి 600 మంది భక్తులు అన్నదానంలో పాల్గొంటున్నారని, సహకరించే భక్తులు ఎవరైనా ఉంటే ఆలయకమిటీ ఛైర్మన్ ను సంప్రదించాలని కోరారు.

## గణేష్‌పాడులో దేవి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త: మండలంలోని గణేష్‌పాడు శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారిని స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాతలు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు భక్తులకు, భవానీలకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు అమ్మవారికి కుంకుమ పూజలు, అలాగే హోమాలు జరుగుతాయని తెలిపారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మందలపల్లి గ్రామానికి చెందిన సాయిరామ్ నర్సరీ యజమాని వాసిరెడ్డి కృష్ణ, రాజి దంపతులు అమ్మవారికి నిత్య పూజకు అవసరమయ్యే ఇత్తడి కళశాలను ఆలయ కమిటీ వారికి అందజేయడం జరిగింది. అమ్మవారికి ఆలయ అర్చకులు సింహాద్రి నాగేశ్వరరావు, కేతిముక్కల పవణ్ శర్మ, తేజా, మారుతి శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గంటా శశి కిరణ్, యలవర్తి రాజా, అడపా వేణుగోపాల్, భవానీ మాలాదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సబ్బండ వర్గాల సంక్షేమం

వేములపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ 2023 మ్యానిఫెస్టోలో సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని వేములపల్లి, మాడ్గులపల్లి బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిరెడ్డి, పాలుట్ల బాబయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి కెసిఆర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్‌రావు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉత్కంఠగా సాగిన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు

### -అధ్యక్షుడిగా పుట్టల అనిల్ విజయం

వేములపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిలకు ఉత్కంఠగా సాగాయి. సంఘంలో మొత్తం 239 సభ్యులు ఉండగా అందులో 150ఓట్లు పోల్ అయ్యాయి. ఈ సంఘం ఎన్నికలో పుట్టల అనిల్‌కు 102ఓట్లు రాగా బచ్చలకూరి కోటేష్‌కు 48ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో పుట్టల అనిల్ తన ప్రత్యర్థి బచ్చలకూరి కోటేష్‌పై విజయం సాధించారు. కోటేష్‌పై పుట్టల అనిల్ 54ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సంఘం సభ్యులు నాపై నమ్మకంతో రెండవసారి ఓటు వేసి గెలిపించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో గుట్ట కింద గుంపు గ్రామ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్, టూవీలర్‌ను ఢీకొన్న ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యతండా పంచాయితీ చంద్రాలగూడెం గ్రామానికి చెందిన గుగ్గు బాధావత్ రవి (38), బొంబాయి (45) ఇలనందు నుండి కారేపల్లి వస్తుండగా, గుట్ట కింద గుంపు గ్రామం నుండి భాగ్యనగర్ వైపుగా వెలుతున్న బెందడురాయి తోలుతున్నటువంటి ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ ఉన్న రవి, బొంబాయి వ్యక్తులు కాళ్ళు విరిగిపోయాయి. వెంటనే 108లో ఖమ్మం తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు.... బానోత్ దల్‌సింగ్, కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కారేపల్లి ఎస్సై పి రామారావు దర్యాప్తు చేస్తున్నారు.

## 3లక్షల విలువైన గంజాయి స్వాధీనం

మధిర,అక్టోబర్15ప్రభాతవార్త మధిర పట్టణంలో గంజాయిని విక్రయించేందుకు గాను ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఓమహిళ ద్వారా వచ్చిన సుమారు 12కిలోల ఎండుగంజాయిని మధిర పట్టణ ఎస్ఐ రాజేష్ ఆదివారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నారు. రాత్రి పెట్రోలింగ్‌లో బాగంగా వాహనతనిఖీలను నిర్వహిస్తున్న క్రమంలో పట్టణంలోని ఆర్‌వి కాంప్లెక్స్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ఓమహిళ వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా, గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగినట్లు ఎస్ఐ తెలిపారు. సదరుమహిళ ఒడిస్సా రాష్ట్రంకు చెందిన అనితాప్రతాన్‌గా గుర్తించడం జరిగిందని, ఈమె ఎక్కడినుండి ఎవరికి అమ్మేందుకు ఈగంజాయిని తీసుకుని వచ్చిందో విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకుని కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## క్రాస్ రోడ్డు వద్ద రూ. 2లక్షలు నగదు పట్టివేత



కారేపల్లి,అక్టోబర్ 15, ప్రభాతవార్త : సింగరేని మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఆదివారం ఒక కారులో రూ. 2లక్షలు నగరును పట్టుకున్నట్లు సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుస్పాల రామారావులు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీచేస్తుండగా విజయవాడ నుండి భద్రాచలం వెలుతున్న ఎర్టిగో కారు ఏపీ 39 టీఎప్ 6983 తనిఖీ చేయగా రూ. 2లోలు నగదు (రూ. 500లు నోట్ల కట్టలు 4) లభ్యమైనట్లు తెలిపారు. కారు యజమాని దుర్గా సతీష్ ఏలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్న రూ. 2లక్షలను ఖమ్మంట్రెజరీ ఆఫీసుకు పంపించామని, సంబ:దిత ఎన్నికల అదికారులకు ఈ విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# బీ ఫాం అందుకున్న రేగా కాంతారావు

**-వచ్చే నెల 9 నామినేషన్ దాఖలు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*
పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ ఫాం అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా బీఫాం రేగా కాంతారావు తీసుకున్నారు. 2009లో తొలుత కాంగ్రెస్ నుండి, 2018లో రెండో సారి కాంగ్రెస్ నుండి శాసన సభ్యులుగా గెలుపొందారు. ఆ తర్వాత బీఆర్ఎస్ కండువా కప్పుకుని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈసారి కారు గుర్తుపై ఆయన పోటీ చేస్తున్నారు. తొలుత వచ్చే నెల 4న శనివారం సెంటిమెంట్ కావడంతో నామినేషన్ దాఖలు చేయనున్నారు. మరల రెండో సారి వచ్చే నెల 9న సుమారు 40 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు ఇందుకు అవసరమైన జనసమీకరణ తదితర ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## కల్వకుంట్ల కవితను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పినపాక నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీ ఫాం అందుకున్న రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కవితను కలిసినట్లు తెలిపారు.

## దసరా శరన్నవరాత్రి పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



మణుగూరు మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని కాళీమాత అమ్మవారి ఆలయంలో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అమ్మవారు ఈ నెల 23 వరకు ప్రత్యేక అలంకరణల్లో దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ రమాకాంత్ తెలిపారు. ఆయన ఆదివారం పట్టణంలో పర్యటిస్తూ రోడ్డు పైకి వచ్చిన ప్రతి దుకాణం యాజమానిని కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా పలు సూచనలు ఇచ్చి ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మణుగూరుకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్, బ్లాక్ బెల్ట్ 3వ డాన్ కాశిమల్ల పద్మ ఆదివారం తెలిపారు. పద్మ, యామిని, పల్లవి, బ్లాక్ బెల్ట్ విభాగంలోనూ పల్లవి సైనీ, దర్పిత, దర్శిత, బ్రౌన్ బెల్ట్ విభాగంలోనూ, రిషిక, వర్షిని, సుగంధ, మిథుల శ్రీ, గ్రీన్ బెల్ట్ విభాగంలోనూ ధృవిక, ప్రద్యున్న, రేషాన్స్, రాబిన్, ముణేశ్వరీ, వైట్ బెల్ట్ విభాగంలో సహస్ర వారి వారి విభాగాల్లో బంగారు పతకాలు సాధించిచడంతో విద్యార్థులను మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని రామానుజరవరం పంచాయతీ పరిధిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పీడబ్ల్యూడీ, వయస్సు 80పైబడిన ఓటర్లు 5760

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*
పినపాక నియోజకవర్గంలో పీడబ్ల్యూడీ(దివ్యాంగులు), 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారు మొత్తం 5,760 మంది ఓటర్లు ఉన్నట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ఆదివారం తెలిపారు. ఇందులో పీడబ్ల్యూడీ(దివ్యాంగులు) 3,422, 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 2,338 మంది ఉన్నారు. ప్రత్యేకంగా ఎన్నికల సమయంలో వీరికి బ్యాలెట్ ద్వారా ఓటు సౌకర్యం కల్పించే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 80 సంవత్సరాల వయస్సు పైబడిన ఓటర్లు ఆళ్లపల్లి మండలంలో 66, అశ్వాపురం మండలంలో 419, బూర్గపాడు మండలంలో 447, గుండాల మండలంలో 177, కరకగూడెం మండలంలో 214, మణుగూరు మండలంలో 583, పినపాక మండలంలో 432 మొత్తం 2338 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా పీడబ్ల్యూడీ ఓటర్లు ఆళ్లపల్లి మండలంలో 160, అశ్వాపురం మండలంలో 751, బూర్గంపాడు మండలంలో 681, గుండాల మండలంలో 403, కరకగూడెం మండలంలో 410, మణుగూరు మండలంలో 600, పినపాక మండలంలో 417 మంది మొత్తం 3422 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## ముదిరాజ్‌ల మండల కమిటీ ఎన్నిక

*చిల్పూర్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*
చిల్పూర్ మండ పరిధిలో వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ముదిరాజ్ బంద ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, నీల రాజు ఆధ్వర్యంలో మండలపరిధిలో మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చిల్పూర్ మండల అధ్యక్షులుగా లింగంపల్లికి చెందిన కండ్లకోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నీల రమేష్, బొల్లు భిక్షపతి, శాగ నగేష్, నియోజకవర్గ ఇన్‌చార్జిగా మల్కాపురం గ్రామానికిచెందిన అలుగు అశోక్, ప్రధాన కార్యదర్శిగా పోలు భిక్షపతి, సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్, ముప్పిడి కుమార్, కోశాధికారిగా శ్రీనివాస్‌ను నియమించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్ కులస్తులందరికి అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృచేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జంగిడి కుమార్, కండ్లకోల బాలరాజు, పిట్టల కిష్టయ్య, వద్దుల కుమార్, మండలంలో ఉన్న శ్రీపతిపల్లి లింగంపల్లి, మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాల ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీ శ్రేణుల సంబరాలు

*దేవరుప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*
మండలకేంద్రం జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పై మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ఆధ్వర్యంలో కేసీఆర్, ఎర్రబెల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లుపంపిణీతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మేనిఫెస్టో అన్నివర్గాల వారికి లబ్దిచేంది విధంగా విడుదల చేశారని, ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మంగళహారతులు పడతారని, ప్రతిపక్షాలు చెప్పే బూటకపు మాటలు నమ్మే రోజులు తెలంగాణలో పోయాయని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే చూసి ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకవస్తారని, నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు గెలుపు ఖాయమన్నారు. చింతరవి, హనుమంతు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడుపేదరికంలోనూ కమ్యూనిస్టుగా బతికిన జక్కా

## ఆదర్శమూర్తికి అశ్రునివాళి: పోటు

*బోనకల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడు పేదరికంలోనూ కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శమూర్తి జక్కా నాగభూషణం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు. బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం (72) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జక్కా భౌతికకాయంపై అరుణపతాకాన్ని కప్పి పూలమాలతో నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముష్టికుంట్ల గ్రామంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చి సిపిఐ పార్టీని నిలబెట్టడానికి జక్కా నాగభూషణం విశేష కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం ఆయన ఎంతో త్యాగం చేశారని, చివరకు ఆస్తిపాస్తులను వదులుకుని పూరింట్లో ఉన్నా పార్టీని మాత్రం వదల్లేదన్నారు. తాళ్లపల్లి రాములతో కలిసి గీతపని వారల సంఘంలో పని చేసిన జక్కా నాగభూషణం మధిర తాలూకా వ్యాప్తంగా గీత పనివారి సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ముష్టికుంట్ల గ్రామంలో ప్రతి కుటుంబంతో ఆయనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయన్నారు. సిపిఐ తరుపున ఎంపిటిసిగా



పోటీ స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారన్నారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పరితపించే వాడని, ముష్టికుంట్ల గ్రామంలో ఆయన సాయం పొందని వారు లేరంటే అతిశయోక్తి కాదన్నారు. జక్కా నాగభూషణం మరణం సిపిఐకి, ముష్టికుంట గ్రామానికి తీరని లోటన్నారు. నాగభూషణం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిజేశారు. నివాళ్లర్పించిన వారిలో గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కోశాధికారి డి.జి.సాయిలు గౌడ్, రాష్ట్ర కోశాధికారి బొమ్మగాని నాగభూషణం, సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి దూసరి శ్రీరాములు గౌడ్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు వెంగళ ఆనందరావు, దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, పగిడిపల్లి ఏసు, పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్, ముష్టికుంట్ల సర్పంచ్ షేక్‌బి.జాన్‌బీ, ఎంపిటిసి మహేశ్వరి, గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు దారగాని నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు మాజీ సర్పంచులు కొంగర వెంకట నారాయణ, కొమ్ము శంకర్, మాజీ ఎంపిటిసి బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిశోర్ కుమార్, మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, పిల్లల మర్రి నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, నాయకులు షేక్ హుస్సెన్ సాహెబ్, బంధం నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, తెలుగు దేశం మండల కార్యదర్శి మరీదు బరకయ్య, బంధం రంగయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు సాదినేని శ్రీనివాసరావు, గూడురు గోవిందమ్మ, బిజెపి నాయకులు బోళ్ల బిక్షపతి, సిఐటియు మండల నాయకులు బోయినపల్లి వీరబాబు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల నాయకులు జక్కుల రామారావు, పారుపల్లి నర్సింహారావు, బొమ్మినేని హనుమంతరావు, ఏలూరి పూర్ణచంద్, గుడిదె కృష్ణ, మాతంగి శ్రీను, కొంగర కృష్ణయ్య, ఏలూరు రమేష్, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

*నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సి పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని గ్రూప్-2 పరీక్ష రద్దుకావడంతో మనస్తాపానికి గురైన ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడిందని టిఎస్‌పిఎస్‌సి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నడిగూడెంలో ఆదివారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్ మాట్లాడుతూ నిరుద్యోగులు పేపర్ల లీకేజి, పరీక్షల రద్దుతో తీవ్రంగా నష్టపోయారని పరీక్షల వాయిదాతో కోచింగ్‌లకు వెళ్లిన నిరుద్యోగులు ఇంటిముఖం పడుతున్నారన్నారు. ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేస్తూ నిరుద్యోగ యువతను మభ్యపెడుతుందన్నారు. ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందన్నారు. 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రవల్లిక కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కెసగాని భద్రయ్య, జమ్మి ఎల్లయ్య, అంజి, రాంబాబు, చైతన్య, వినోద్, శ్రీకాంత్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని రాబోయే ఎన్నికలలో యువత నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీఎస్ యుఓయు అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీలకు అతీతంగా కొవొత్తులతో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ అన్నారు, బీఎస్పీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త కొల్లు వెంటేశ్వరరావు, పోడుగు హుస్సేన్, ఐటిడిపి కార్యదర్శి వివేకానందులు పాల్గొని ప్రవళికకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆశల చితికి లీకుల నిప్పంటించి నిరుద్యోగులను పాడెలెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మూర్ఖపు విధానం, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం వల్లనే నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక మానస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవళిక కుటుంబానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డ్ నిర్వహించిన ఒక్క ఎగ్జామ్ కూడా పారదర్శకంగా జరగలేదని అన్నీ



తప్పులతడకలుగానే జరిగాయని టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళణ చేయాలని వారు డిమాండ్ చేశారు. కెసిఆర్‌కు పార్టీ మీద నాయకుల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదని రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులందరు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, హరీష్ యాదవ్, గోపాల స్వామి యాదవ్, శివాజీ నాయక్, ఆనంద్, బోస్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

*నాగార్జునసాగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

ఎన్నికల విధులలో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా నాగార్జునసాగర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద మాచర్లకు చెందిన నరసింహారావు



అనే వ్యక్తి వద్ద నుండి రూ. 1,44,300లుఎలాంటి ఆధారాలు లేని నగదును మొత్తాన్ని సీజ్ చే సినట్లు ఎస్ఐ సంతప్ గౌడ్ తెలిపారు.




# 'బాలాత్రిపుర సుందరి'గా అమ్మవారు


*మధిర,అక్టోబర్15ప్రభాతవార్త*

దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను రోజు వారి నిర్వహిస్తున్నారు. అమ్మవారి అలంకారాలలో బాగంగా ఆదివారం బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరించి



భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఆలయకమిటి అధ్యక్షుడు కపిలవాయిజగన్మోహన్‌రావు,కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో పాటు నిత్యంజరిగే పూజాధికాలలో పాలుపంచుకునేలా భక్తులకు ఏర్పాటుచేయడం జరిగిందని, తీర్థప్రసాదాల వితరణను చేపట్టడం జరుగుతున్నదన్నారు.

# టిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఎమ్మెల్యే సతీమణి ఇందిర ప్రత్యేక పూజలు



*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరోసారి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ స్థానిక బ్రాహ్మణ భవన్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లం సతీమణి ఇందిరా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్న ఎమ్మెల్యేను తిరిగి రెండోసారి గెలిచేందుకు ఆశీస్సులు అందజేయాలని పూజలు నిర్వహించారు.

# ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ



*అనంతగిరి ప్రభాతవార్త:*

ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుక్కట్ల లాలు ఆధ్వర్యంలో మండల నూతన అధ్యక్షుడిగా బానోతు శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకటసాయి, ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కోశాధికారి అన్వర్, నియమిస్తూ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్‌కి తన వంతు సహాయ సహాకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆధునిక టెక్నాలజీ రంగంలో మంచి మెలకువలతో ముందుకు వెళ్తున్న ఫోటోగ్రఫీ జీవితంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి గొట్టం రవి, జిల్లా సలహాదారులు హుస్సేన్, మాజీ అధ్యక్షులు హర్షబాలు, పలువురు ఫోటోగ్రాఫర్లు, పాల్గొన్నారు.




# కొత్తగూడెం టిక్కెట్ సీపీఐకి ఇవ్వడం సరికాదు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాదని సీపీఐ పార్టీకి టిక్కెట్ ఇవ్వడం వల్ల గెలిచే కాంగ్రెస్ టిక్కెట్ని చేతులారా బీఆర్ఎస్‌కి ఇచ్చినట్టు అవతుంది. నియోజకవర్గంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉంది అధిష్టానం పునరాలోచన చేయాలని కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సీటు ఒక్క సీటు అయిన బీసీ కోటలో ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సామాజికవర్గం ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న కొత్తగూడెంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది సీట్లు నష్టపోయే పరిస్థితి ఉందని నాయకులు చెప్పారు. ఆతోటి పాల్, సకినాల వెంకటేశ్వర్లరావు, గులాం మతిన్, పాంచాలా మతిన్, పాంచాల సత్యనారాయణ, మన్‌సింగ్, ముద్దు శ్రీను నాగభూషనం, ఖాదర్, కలిపాక తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జూలూరుపాడు, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం మండలంలో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. మండలంలోని జూలూరుపాడు, పాపకొల్లు, వెంగన్నపాలెం, గుండెపుడి తదితర గ్రామాల్లో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు చేశారు. భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. వెంగన్నపాలెంలో మూడు ప్రాంతాల్లో, పాపకొల్లులో మూడు ప్రాంతాల్లో, జూలూరుపాడు, గుండెపుడి ఆలయాల వద్ద నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. తొలిరోజు అమ్మవారిని స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవిగా ఆలయ పూజారి మధుకుమార్ శర్మ అలంకరించారు. పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్దలతో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంగళి గుట్టలో ఉచిత వైద్యశిబిరం

ములకలపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం ఆదివాసీ గిరిజన గ్రామమైన మంగళిగుట్టలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని తాళ్లపాయ సర్పంచ్ బైటి రాజేష్ ప్రారంభించారు. వైద్యులు కేపీ సత్యనారాయణరాజు రోగులకు బీపీ, డయాబెటిక్ పరీక్షలు చేశారు. 115 మంది శిబిరంలో పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండలంలో నిర్వహించే ఉచిత శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రేపాక ప్రసాదరావు, అనుమోలు శ్రీనివాస్, వార్డుసభ్యులు మడకం సుశీల, గ్రామపెద్దలు పెనుబల్లి గంగులు, కోండ్రు చంద్రం, పెనుబల్లి ప్రసాద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల నాయకుల సంబరాలు

ములకలపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో సంబరాలు చేశారు. ప్రధాన సెంటర్‌లో బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం లక్ష్యంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, శెనగపాటి సీతారాములు, మెహరామణి, సర్పంచ్‌లు కారం సుధీర్, నాగరాజుతో పాటు కోండ్రు సుందర్‌రావు, పుప్పాల సాయి, మస్తాన్, హరీష్, ప్రకాష్, సుధాకర్, సురేష్, ప్రసాద్, నగేష్, నరేష్, సాయికుమార్, విష్ణు, వినోద్‌కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ (పా) బలరాం తండ్రి మృతి

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:




సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) బలరాం తండ్రి హనుమంతు నాయక్ (63) ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. మహబూబ్‌నగర్ జిల్లా బాల్‌నగర్ మండలం తిరుమలగిరి గ్రామంలో ఆయన అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం డైరెక్టర్ (పా) బలరాం చేతుల మీదుగా జరిగాయి. ఆయనకు ఏడుగురు సంతానం ఉన్నారు. వారిలో ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. డైరెక్టర్ (పా) బలరాం మొదటి సంతానం. విషయం తెలుసుకున్న సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ముస్లీం ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రోత్సవాలు

ఇనుగుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కళావేదిక ఆవరణలో ముస్లీం వ్యాపారవేత్త మహమ్మద్ హుస్సెన్ ఆధ్వర్యంలో మొదటి సారిగా దుర్గామాత నవరాత్రోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు పండితులు శ్రీతిరునగరి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ...వేద మంత్రాల మధ్య దుర్గామాతను ప్రతిష్ఠించి ప్రతి రోజు ఒక్క అవతారంలో కన్పించే విదంగా అన్ని ఏర్పాట్లు చేశామని,మొదటి రోజున బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనం భాగ్యం కల్పించడన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపీటీసి పింగిలి రజితశ్రీనివాస్, గాయిత్రీ గ్రానైట్సు అధినేత వద్దిరాజు దేవేందర్,వరుపాటి రవీందర్‌రెడ్డి,దుర్గామాల మాలదారులు వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,రాజేందర్‌రెడ్డి,లింగాల నర్సయ్య,గద్దం శ్రీకాంత్,పింగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్‌ను కలసిన నాయకులు

భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త

భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదివారం అసోసియేషన్ నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గద్దం శ్రీనివాస్, వరంగల్ రీజినల్ సెక్రటరి గద్దం తిరుపతి, రీజినల్ సెక్రటరీ తోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టు స్వామి, మెంబర్ సీతారామనాయక్‌లు డిపో మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## ఆర్ఎంపి పిఎంపిల అధ్యక్షులుగా శ్రీవర్దన్

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

మండలంలోని ఆర్ఎంపి,పిఎంపీల మండల ఎన్నికలు కాగా అధ్యక్షులుగా ఆడెపు శ్రీవర్దన్‌ను ఎన్నుకున్నట్లు ఆర్ఎంపి పిఎంపిలు తెలిపారు.ఎల్కతుర్తి మండలంలో దాదాపు 33 మంది ఆర్ఎంపిలు పిఎంపిలు ప్రక్టిస్ చేస్తున్నట్లు వారు తెలిపారు.శ్రీవర్దన్ మాట్లాడుతూ నన్ను అధ్యక్షులుగా చేసినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ఆర్ఎంపిలు,పిఎంపిల అభివృద్ది కోసం పాటుపడతానని చెప్పారు.కార్యక్రమంలో డాక్టర్ సాతురి ప్రభాకర్,ఎర్రోళ్ల తిరుపతి, రవీందర్,సదానందం,సభ్యులు ఉన్నారు.

## ఎంపీటీసీ కొల్లు పద్మ ప్రత్యేక పూజలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



మాజీ మంత్రి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు సీఎం కేసీఆర్ బీఫాం ఇచ్చిన సందర్భంగా భారీ మెజార్టీతో గెలవాలని ఎంపీటీసీ కొల్లు పద్మ ప్రత్యేక పూజలు చేశారు. దేవీనవరాత్రులు ప్రారంభం సందర్భంగా పాల్వంచ పెద్దమ్మతల్లిని దర్శించుకొని మొక్కు లు చెల్లించుకు న్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## బాలత్రిపురసుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మొదటి రోజు అర్చకస్వామి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అఖండ దీపారాధనతో ప్రారంభించి సహస్ర నామార్చన చేసి అమ్మవారిని పూజించారు. మొదటి రోజు అమ్మవారి శ్రీబాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పసుపులేటి పద్మారావు, చిన్నాల రామారావు, పసుపులేటి రామకృష్ణ, కలిగినేడి మధు, పసుపులేటి నాగేంద్ర, అడబాల వెంకటేశ్వరరావు, తుల శివ, పసుపులేటి శ్రీనివాస్, యడ్లపల్లి రామారావు, వినోద్, అంబటి సందీప్ తదితరులు శ్రీరెడ్డి సతీష్‌కుమార్, యడ్లపల్లి పవన్, కలిగినేడి పాల్గొన్నారు.



## ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

*జూలూరుపాడు, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్‌పాషా నూతనంగా నిర్మించిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, చింతా స్వరాజ్యరావు, కిలారు ముత్యాలు, గుగులోత్ వంశీ, సీపీఎం మండల నాయకులు వల్లమల చందర్‌రావు, గార్లపాటి పవన్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా సంబురాలు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో ఆదివారం నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీలు దిమ్మతిరిగే పోయేలా ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీలు దిమనమతిరిగే పోయేలా ఉన్నాయని, బీఆర్ఎస్ మెనిఫెస్టో విడుదలతో రాష్ట్రంలో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు అయిందని వ్యాఖ్యానించారు. బస్టాండ్ సెంటర్‌లో టపాసులు కాలుస్తూ స్వీట్లు



పంచుకొని జై కేసీర్, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



నేటి నుంచి బీఎస్పీ ఆధ్వర్యంలో 'మన కొత్తగూడెం - మన కామేష్' కార్యక్రమం ప్రారంభించనున్నామని, రానున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యెర్రా కామేష్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభించనున్నారు. తొలుత పాల్వంచ పెద్దమ్మగుడిలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకొని బీఎస్పీ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తామని, ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, యర్రంశెట్టి రాజేశ్వరి, మంజు, పద్మ, భానుమతి పాల్గొన్నారు.

## నాలుగో తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం భవనం ప్రారంభం

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



కలెక్టరేట్‌లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జిల్లా నాలుగో తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం భవనం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడి లింగయ్యచే ప్రారంభించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భిక్కు, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సాధిక్‌పాషా, దినేష్, అజ్మీరా రాంరవి, నరసింహారావు, శ్రీకాంత్, హరిబాబు, తాజుద్దీన్, మస్తాన్, భరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎంజీరోడ్‌లోని శ్రీ స్వర్ణదుర్గ అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం మంగళవాయిదానయలతో తీర్థపు బిందె, నిత్యార్చన, పంచామృత స్నపనము, పీఠార్చన, కళశస్థాపన, అనుస్టానములు, అమ్మవారికి ప్రీతిగా చండీసప్తశతీ హోమం, కుంకుమార్చన, చక్ర నవావరణార్చన, చండీ సప్తశతీ పారాయణం, దుర్గా, లక్ష్మీ, బాల అనుస్టానములు, పీఠ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సులోచన, రెనోవేషన్ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## దేవీనవరాత్రుల్లో పాల్గొన్న రజాక్

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

సింగరేణి ఏరియాలోని సెక్యూరిటీ ఎస్‌అండ్‌పీసీ, రుద్రంపూర్, 2 ఇంక్లైన్ ఫిల్టర్‌బెడ్, సివిల్ డిపార్ట్‌మెంట్, నెహ్రూబస్తీల్లో విజయదశమి నవరాత్రుల సందర్భంగా కొలువై ఉన్న విజయదుర్గ అమ్మవారిని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, ఎస్ఎస్‌వో రమణారెడ్డిలు సందర్శించి పూజలు చేశారు. తొమ్మిది రోజుల పాటు ఆయా అలంకారాలతో అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, గురుమూర్తి, కొమరయ్య, వెజ్జాల శ్రీను, కుమార్, జనార్ధన్, చంద్రమోహన్, వెంకట్రావ్, తిరుపతి, సుందర్‌రాజు, మైనుద్దీన్, రహీం, పరశురాం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## దళిత సేవా సంఘం సమావేశం

*చంద్రుగొండ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని రైకంపాడు గ్రామంలో ఆదివారం ఏజెన్సీ దళితుల సేవా సంఘం చంద్రుగొండ మండల అధ్యక్షుడు కోంద్రు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించి కమిటీని ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా బర్ల జానకీ రాములు, ఉపాధ్యక్షుడిగా సంపత్, చంద్రుగొండ మండల ఉపాధ్యక్షుడు వీరభద్రం, గ్రామ ప్రధాన కార్యదర్శిగా నరేష్, మహేవ్వరి, కుదురి నాగలక్ష్మి, పొత్తూరి లీలావతి, పూదురి సౌజన్యలను జిల్లా అధ్యక్షుడు నడ్డి రవికుమార్ సమక్షంలో నిర్వహించారు.

## బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

*చంద్రుగొండ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



మండల కేంద్రం చంద్రుగొండలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు పార్టీ బీఫాం ఇచ్చిన సందర్భంగా ఆదివారం సంబురాలు చేసుకున్నారు. ప్రధాన సెంటర్‌లోని జాతీయ రహదారిపై స్వీట్లు పంచుకొని బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో దార వెంకటేశ్వరరావు, రామారావు, ఉన్నం నాగరాజు, నాగరాజు, రమేష్‌లు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో నాకాబంది

*చంద్రుగొండ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మండల కేంద్రం చంద్రుగొండలోని జాతీయ రహదారిపై నాకాబంది నిర్వహించారు. కలప లోడ్‌లతో వెళ్లే లారీలతో పాటు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రేంజర్ ఎల్లయ్యతో పాటు సెక్షన్ ఆఫీసర్లు రామారావు, బాలాజీ, ఇతర సిబ్బంది ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఒక ఇంట్లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు పట్టుకున్న వారిలో పెద్దమ్మతల్లి ఆలయ డైరెక్టర్ కాటారపు లక్ష్మీనారాయణ కూడా ఉన్నట్లు పాల్వంచ రూరల్ పోలీసులు తెలిపారు.



# సాకేతపురంలో ఘనంగా అష్టాదశ శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు

**సారపాక, ప్రభాతవార్త:**

సాకేతపరి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో 18వ సంవత్సరం అష్టాదశ శ్రీదేవి నవరాత్రి ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అమ్మవారిని పుర వీధులలో ఊరేగింపుగా వినాయక దేవాలయం వద్ద తీసుకుని వెళ్లి కొబ్బరికాయ కొట్టి, అనంతరం సాకేతపురి వర్తక సంఘం వారి మండపంలో దేవీ నవరాత్రి మండపంలో విగ్రహమును స్థాపన చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ, సాకేతపురి వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, సభ్యులు తవిడిశెట్టి లక్ష్మీనారాయణ, అంకిరెడ్డి, నాగభూషణ శాస్త్రి, జలగం చంద్రశేఖర్, కమల్ సాహు, గోపి కిషోర్, శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్, వీరాంజనేయులు, వీరభద్రం, నరసింహారావు, పత్తి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.భాస్కర్, రామకృ ష్ణారెడ్డి, అందే శివశంకర్ పాల్గొన్నారు.

# ప్రజలకు కేసీఆర్‌పై అపార నమ్మకం

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ప్రజలకు సీఎం కేసీఆర్‌పై అపార నమ్మకం ఉందన్నారు. ఖచ్చితంగా ఇచ్చిన మాట తప్పరని అన్నారు. అన్ని హామీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని ఆయన అన్నారు. మూడో సారి కేసీఆర్ సీఎం అవుతారని ఆయన తెలిపారు.

# పొదెం గెలుపు తధ్యం

## -ఎంఎల్‌ఏకి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చర్ల ప్రభాతవార్త:**

భద్రాద్రి గడ్డపై పొదెం వీరయ్య మరోసారి గెలుపు తధ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీ, దేవభక్తుని రామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం భద్రాచలం అసెంబ్లీ స్థానానికి రెండవ సారి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఎంఎల్‌ఏ స్వగృహంలో ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఏవిధంగా అయితే కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేసారో అదేవిధంగా పనిచెయ్యాలని సూచించారు. వచ్చేది



కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం తధ్యం అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎంఎల్‌ఏని కలిసి అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిచర్ల వీర కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అలవాల బాలు, బోరా పెద్దిరెడ్డి, ఉపసర్పంచ్ శివ నవీన్, దోమల రవికాంత్, దొంతుకుర్తి ప్రభాకర్, చల్లకోటి వాసు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 15 – ప్రభాతవార్త:**

ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్‌వో రవీంద్రనాథ్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని డీఆర్‌వో పేర్కొన్నారు.

# జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన క్రీడాకారులు

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 15 – ప్రభాతవార్త:**



ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణలో హనుమకొండ జేఎన్ఎస్ మైదానంలో జరుగు తున్నటువంటి 38వ సౌత్‌జోన్ అథ్లెటిక్ ఛాంపియన్‌సిప్‌లో కొత్తగూడెంకు చెందిన జర్పుల దీక్షిత్ ట్రయతలాన్‌లో 1537 పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించాడు. క్రీడాకారుడిని ద్రోణాచార్య అవార్డు గ్రహీత అంతర్జాతీయ కోచ్ నాగపురి రమేష్, అథ్లెటిక్స్ సెక్రటరీ సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ మహీధర్, కోచ్ మల్లికార్జున్‌రావు, సుష్మాభాయ్, కే.మన్విత క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు.

# నేడు గ్రీవెన్స్ డే రద్దు

**ఖమ్మం,అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

ఎన్నికల షెడ్యూల్ విడుదల దృష్ట్యా నేడు (సోమవారం) నిర్వహించే గ్రీవెన్స్‌డే రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గైతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంబంద విదుల్లో అధికారులు నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్‌డేను రద్దు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజలు గమనించి, నేడు నూతన కలెక్టరేట్ కి గ్రీవెన్స్ విషయమై రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

## -పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం హెడ్ కానిస్టేబుల్ క్రిష్ణయ్య తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామం వద్ద ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి కంగారు పడుతుండగా వారిని వెంబడించి పట్టుకున్నారు. దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యా వీరన్న, తేజావత్ అజయ్‌లుగా గుర్తించారు. వారి వద్ద ద్విచక్ర వాహనంపై 50 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి తక్కువ ధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో విక్రయిస్తున్నట్లు పట్టుబడ్డ వారు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఇద్దరు వ్యక్తులతో పాటు నాటుసారాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీనిపై దుమ్ముగూడెంఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

# ఇదేం సెంట్రల్ లైటింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఆటోలు,ద్విచక్రవాహనాలు,భారీ ట్రక్కులు, పాదాచారులతో పట్టణ కూడళ్ళు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇప్పుడున్న రహదారి సదుపాయం ఏమాత్రం చాలడంలేదు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ మెచ్చా.నాగేశ్వరరావు నేరుగా ముఖ్యమంత్రిని ఒప్పించి మరీ నిధులు తెచ్చారు. జిఓ ఆర్‌టి నెంబర్: 94/తేది:09.03.2023 ప్రకారం ఇచ్చిన ఉత్తర్వుకుగాను అంతకుమునుపే 20.02.2023 న రాష్ట్ర ఫైనాన్స్ శాఖకూ ఆమోదనిమిత్తం ఆదేశాలిచ్చారు. అన్నిరకాల పాలనాపర మంజూరీ తంతులు పూర్తయ్యాక మూడు మాసాల క్రితం పనులు లాంఛనంగా మొదలయ్యాయి. దీనికన్నా ఇందులో మరో ట్విస్ట్ జరిగింది. తొలుత సింగరేణి నిధులనుంచి పనులకు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఆపై ఆర్‌అండ్‌బి కి మార్చారు. సరే.,ఏదైతేనేం టెంకాయ కొట్టారు. శరవేగంగా పట్టణం సర్గతుల్యమవుతుందని ఆశించారంతా. అలా జరగలేదు. భద్రాచలం వైపు వెళుతుంటే పూర్వపు అయ్యర్‌హోటల్ వైపున రహదారి వెడల్పుకోసం చెట్లు కొట్టి.,గోతులు తవ్వి వెట్ మిక్స్ పోశారు. అలానే ఖమ్మం–రాజమండ్రి మార్గంలో ఇంతకుముందే ఉన్న డివైడర్‌ని తొలగించి ఆ స్థానంలో కొత్త దాన్ని నిర్మించడానికి పనులు మొదలెట్టారు. భద్రాచలం వైపు రెండు మాసాల క్రితం పోసిన వెట్‌మిక్స్ స్టేజ్ దాటి పనులు ముందుకు జరగలేదు. దీంతో ట్రాఫిక్ కష్టాలు మామూలుగా లేవు. ఉన్నదాన్ని ఉంచకుండా తవ్విపారేశారంటూ శాపనార్థాలు పెడుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా పక్కా డ్రెయిన్ మంజూరయినా., కొందరు ఎంఎల్ఏ కి విజ్ఞప్తులు చేసి దాన్ని ప్రస్తుతానికి ఆపేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే భవిష్యత్తులో పేట ప్రజ లు మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నట్లే. పైగా ఈ నిర్మాణం లేకుండా రహదారి–సెంట్రల్ లైటింగ్ అనే వాటికి అసలు అర్థమే మారిపోతుంది. అందివచ్చిన అవకాశాన్ని ఇలా కాలదన్నుకుంటే నష్టపోయేది పౌరులే.

### ముందుచూపులేని సివిల్ పనులు:

భద్రాచలం మార్గంలో రహదారి వెడల్పు పనులకు అండర్‌గ్రౌండ్ మంచినీటి పైపులు–విద్యుత్ స్తంభాలు అడ్డువచ్చాయి. ఆ రెండు విభాగాలను సరిచేయాలంటే ఇంచుమించు రూ.2కోట్ల అంచనాలున్నాయి. అవి మంజూరైతే తప్ప పనులు మందుకు సాగవు. అలా అని ఆ గ్రాంటు రావడం ఈ స్టేజ్‌లో అంత తేలికకాదు. ఐనా.,ఈ విద్యుత్–మంచినీటి విభాగాలు అడ్డువస్తాయని ముందుగా తెలియదా ? వాటిని దారిలోపెట్టుకుని వెళ్ళాలంటే డబ్బులు కావాలనే కనీస స్పృహ లేకుండా ఈ ఇంజనీర్లు పనులెలా మొదలెట్టారో అంతా గందరగోళం. ప్రజలను మభ్యపెట్టడమే కదా అంటూ ఎవరైనా విమర్శిస్తే వీళ్ళేం సమాధానం చెబుతారు.

### డివైడర్ రాళ్ళను ఇంజనీర్లే తిరస్కరించారు :

రాజమండ్రి మార్గంలో కొంతదూరం దాకా సాగిన డివైడర్ నిర్మాణపు భాగంలో వాడిన రాళ్ళను ఆర్‌అండ్‌బి ఇంజనీర్లే తిరస్కరించినట్లు తెలుస్తున్నది. అవి కాంక్రీట్‌లో కలిసిన తరువాత బయటకు 8నుంచి9 అంగుళాల భౌతిక స్వరూపం స్పష్టంగా కనపడాల్సి ఉండగా.,చాలా వరకూ ఈ నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో., ఇంజనీర్లు తిప్పికొట్టారని తెలిసింది. ఇలా అయితే అంగీకరించమని, అశ్వారావుపేట ప్రజలకు ఈ నిర్మాణం పదికాలాలపాటు అందుబాటులో ఉండాలని, ఇలాంటి నాసిరకం రాళ్ళను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతింపబోమని వారు నిర్మొహమాటంగా తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ పని కూడా ఆగిపోయింది. డివైడర్ నిలిచిపోయి దాదాపు నెలరోజులు అవుతున్నది. ఐతే మరి ఇప్పటిదాకా పూర్తయిన పోర్షన్‌కి బిల్లులు చెల్లిస్తారా లేక పెండింగ్‌లో పెడతారా అనే ప్రశ్నలు మిగిలిపోతాయి. వీటి సమాధానం కోసం చాలామంది ఆర్‌అండ్‌బి వెంట పడటానికి సిద్ధంగా ఉన్నారు. దీని దుస్థితి ఇలా ఉంటే.,పాత ఎంపిడిఓ ఆఫీస్ నుంచి ఖమ్మం మార్గంలో ఇంకా ఘోరం. డివైడర్ కోసం రోడ్డు మధ్యలో తవ్విపారేసి నెలలు గడుస్తున్నది. సుదూర ప్రాంతాలనుంచి ప్రయాణించే వాహనాలు ఈ గోతుల్లో పడిపోతున్నాయి. జాతీయ రహదారి ధ్వంసం అయిపోయినా పట్టించుకున్న అధికారే లేడు. ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. పాతరాతియుగపు బతుకుల్లా ఉన్నది పరిస్థితి.

### డ్రెయిన్ రహిత పనులకోసం అఖిలపక్షం :

ఇదిలా ఉంటే ఈ ప్రతిష్ఠాత్మక సెంట్రల్ లైటింగ్ పనులు ఇలా నిలిచిపోయిన క్రమంలో చెడ్డపేరు వస్తున్నదని భావించిన అధికారులు మధ్యేమార్గంగా ఒక ప్లాన్ చేశారని సమాచారం. విద్యుత్–పంచాయతీ–ఆర్‌డబ్ల్యుఎస్–ప్రజాప్రతినిధులు–పౌరులతో ఒక అఖిలపక్ష సమావేశం పెడతారట. ఇందులో ఉన్న మర్మమేమంటే.,అటు విద్యుత్ లైన్లను గానీ.,మంచినీటి పైపులను గానీ ముట్టుకోకుండా.,వాటికి ఇబ్బంది కలుగనీయకుండా పైపైన పూతలు పూసేసి ఇదే "ప్రతిష్ఠాత్మక సెంట్రల్ లైటింగ్" అని బిల్లుపులివ్వడానికి ఎవరో ఒక మేధావి ప్రణాళిక సిద్ధం చేశారట. మరి దీన్ని ప్రజలంతా అంగీకరిస్తారో లేదో చూడాలి. ఒకవేళ ఇదే జరిగితే ఎంతో శ్రమించి మంజూరీ తెచ్చిన ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు సంకల్పం నీరుగారిపోతుంది. మరో కోణంలో చూస్తే కాంట్రాక్టర్ కి కూడా తగిన నిధులు విడుదల కాక అవస్థలు పడుతున్నట్లు తెలుస్తున్నది. ఎవరైనా డబ్బులు లేకుండా ఏం చేస్తారు.

# రామయ్య ఆశీస్సులతోనే 2వ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది

### -భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త:

ఆదివారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన వచ్చిన వెంటనే భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా గాయత్రీ దేవి, ఆంజనేయ స్వామి వారి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ చేరుకొని అభిమానుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నడుమ కాంగ్రెస్ పార్టీ జెండాలతో ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, పొదెం వీరయ్య నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పట్టణ ప్రముఖులు ఆయనకు





శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వీరయ్య మాట్లాడుతూ.. భద్రాద్రి రామయ్య ఆశీస్సులతోనే రెండవ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిందని, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, సోనియా గాధీకి, రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్కకి, కాంగ్రెస్ ఆది నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మరి ముఖ్యంగా నన్ను అభ్యర్థిగా ప్రకటించడానికి నా బలం, బలగమైన టీపీసీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలకు, సోషల్ మీడియా నాయకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేకంగా అభినందనలు అని అన్నారు.



## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలను భద్రాచలం పట్టణంలోని తాతగుడి సెంటర్ నందు గల గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకుడు ఎస్‌కే.జానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిర్రు సుధాకర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం సమాజానికి చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సురేంద్ర, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు





### -మండపాల్లో కొలువైన అమ్మవారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామం వద్ద శ్రీకాళికాదేవీ అమ్మవారి దేవాలయంలో లక్ష్మీనగరంలోని శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో, ములకపాడు గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, దుమ్ముగూడెం గ్రామంలో శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో చిన్నబండిరేవు, పర్ణశాల తదితర గ్రామాల్లో మండపాల్లో కొలువై ఉన్నారు. శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీనగరం గ్రామంలోని కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఉదయం మూలవరులకు అభిషేకములు, ప్రతిష్టాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కలశస్థాపన, కంకణ దారుణ, మాంగళ్యపూజ, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలను ఆలయ వేదపండితుడు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో మండపాల్లో కొలువై ఉన్న అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇదిలా ఉండగా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీగాయత్రిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా లంకా శివకుమార్

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామానికి చెందిన లంకా శివకుమార్‌ను అధిష్టానం నియమించింది. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆయన నియామకపత్రాన్ని జారీ చేశారు. భద్రాచలంలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా నియామకపత్రాన్ని లంకా శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామంలో ఉన్న నాకు ఈ పదవిని అప్పగించి నాపై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర నాయకులకు, జిల్లా



నాయకులకు, డివిజన్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేలా రవికుమార్, బుడగం శ్రీనివాస్, ఎడారి ప్రదీప్, అడబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ళ వెంకటేష్, దుమ్ముగూడెం యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సోడి చంటిబాబు పాల్గొన్నారు.






## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభత్ టాకీస్ రామాలయం నందు రాజస్థాన్ నవయువక్ మండల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 23వ దేవి నవరాత్రుల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు అమ్మవారికి మూడు సార్లు పూజా హారతి, రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు రాజస్థాన్ కళాకారులతో దాండియా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఖమ్మంలో నివసిస్తున్న రాజస్థానీ సభ్యులందరికీ తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అందరికీ దేవీ నవరాత్రుల, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రాజస్థాన్ నవయువక్ మండల్ సభ్యులు పాల్గొన్నారు.

## డా.తెల్లం వెంకట్రావుకు బీ.ఫామ్ అందజేయడంతో సంబురాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసిఆర్ ఆదివారం బీ ఫారమ్ అందజేయడంతో దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబురాలు చేస్తున్నారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద టపాసులు పేల్చుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డా.తెల్లం వెంకట్రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు భద్రాచలం నియోజకవర్గాన్ని గెలిపించుకుని కానుకగా ఇవ్వాలని, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎం.డీ.జానిపాషా, యంబడి అర్జున్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా సంబురాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలకు హర్షం వ్యక్తం చేస్తూ బూర్గంపహడ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకే పెద్దపీట

## -సబ్బండవర్గాల ఆశాజ్యోతి సిఎం కేసిఆర్
## -400లకే గ్యాస్ సిలిండర్



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్15, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సిఎం కేసిఆర్ ఆశాజ్యోతిగా నిలిచారని మహబూబాబాద్ మున్సిపల్ ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిఎం కేసిఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో బాణాసంచా పెల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.400లకే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారందరికి సన్నబియ్యం, రైతుబంధు కింద మొదటి సంవత్సరానికి రూ.12వేలు, ప్రతి సంవత్సరం దశాలవారిగా రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.16వేలు అందజేస్తామన్నారు. ఆసరా పెన్షన్ మొదటి సంవత్సరం రూ.3016, దశల వారిగా రూ.500చొప్పున పెంచుతూ రూ.5వేలు ఇవ్వడం జరుగు తుందన్నారు. వికలాంగులకు రూ.4016నుండి దశల వారిగా 500పెంచుతూ రూ.6016 అందజేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి రైతుభీమా తరహాలో సిఎం బంధు పేరుతో ప్రతి వ్యక్తికి రూ.5లక్షల కేసిఆర్ భీమా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. దళితబంధు, బిసి బంధు యదావిదిగా ఇవ్వనున్నట్లు పెర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి కుటుంబంలో ఎదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందని అన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతి పక్షాలకు ఏం చేయాలా దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సిఎం కేసిఆర్ సహాయ సహకా రాలతో మహబూ బాబాద్ నియోజక వర్గాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చి దిద్దారని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితబంధు, బిసి బంధు నియోజకవర్గంలోని అర్హులందరికి అందజేసిన ఘనత శంకర్ నాయక్‌కే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతి తండాకు, గ్రామా నికి అద్దంలా మెరిసేలాగా రోడ్లను వేయించారని అన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీటి సమస్య లేకుండా చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు అండగా ఉండి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, వైస్ చైర్మన్ ఫరీద్, చిట్యాల జనార్ధన్, గద్దె రవి, కొండ్రు ఎల్లయ్య, గోపి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఆత్మహత్యను అపహ్యాం చేస్తే పుట్టగతులు ఉండవు

## -యూపీ ఎంపి డాలిశర్మ

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఎంతో పట్టుదలతో చదివి గ్రూప్ టూ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు పోయి కోచింగ్ తీసుకుంటున్న ప్రవళిక ప్రభుత్వ అసమర్ధత వల్ల పరీక్షా వాయిదా వేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్యను వక్రీకరించి అపహాస్యం చేస్తుందని ఇలాంటి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఎఐసిసి మహిళా అధికార ప్రతినిధి ఉత్తరప్రదేశ్ ఎంపి డాలిశర్మ అన్నారు. ఆదివారం దుగ్గొండి





మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన ప్రవళిక ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రవళిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన అనంతరం మాట్లాడుతూ మర్రి ప్రవళిక ఆత్మ హత్యను ప్రభుత్వం వక్రీకరిస్తూ నిరపరాదమైన ఆరో పణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వల్ల ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులు వారి జీవితాలను నష్టపోతున్నారని అన్నారు. కనీసం పోటీ పరీక్షలు నిర్వ హించ లేని అసమర్ధ ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటన్నారు. తన తప్పి దాన్ని కప్పి పుచ్చు కోవడానికి ప్రవళిక ఆత్మ హత్యను పక్కదారి పట్టించడమే కాకుండా సమా జాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయడం విడ్డూర మన్నారు. రాభోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. ప్రవళిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామ న్నారు. ఈ సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డితో ప్రవళిక తల్లి దండ్రులు విజయ లింగ య్యలను ఫోన్‌లో పరామ ర్శించారు.

### మాదన్న ప్రవళిక కుటుంబానికి అండగా ఉండన్నా: రేవంత్‌రెడ్డి

ప్రవళిక కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీ నుంచి వచ్చిన బృందం పరామర్శకు వెళ్లిన సంద ర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఫోన్‌లో ప్రవళిక తల్లి దండ్రులను పరామర్శిన అనంతరం దొంతి మాధవరెడ్డితో మాట్లాడుతూ మాధవన్న స్థానికంగా నువ్వే అక్కడ ఉంటావు కాబట్టి వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరగా అందుకు మాధవరెడ్డి స్పందిస్తూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ఈ నెల 18న కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు రామప్పకు వస్తున్నందున ప్రవళిక తల్లిదండ్రులను రామప్పకు తీసుకొని వస్తే వారిని కల్పిస్తామన్నారు. అదేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ విధానాల వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి స్పోక్స్ పర్సన్ రియాజ్, జిల్లా నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు ఆదివారం ప్రారంభ మయ్యాయి. వివిధ ఆలయ కమిటీల వారు స్థానిక వైజంక్షన్ నుండి అమ్మవారిని ఆట పాటల నడుమ కోలాల నృత్యాలతో పుర వీధుల గుండా ఊరేగింపుగా మండపాల వద్దకు తీసు కొచ్చారు. స్థానిక రామాలయం, శివాలయం, సాయి బాబా ఆలయం మరియు స్టార్ యూత్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అమ్మ వారి మాలాదా రణస్వాములు, వేధ పండితుల మంత్రోశ్చరణలతో దేవీ మాత విగ్రహాలను మండపాలలో కళశ స్థాపన చేసి భక్త జన సమూహంల నడుమ కన్నుల పండుగగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజైన ఆదివారం అమ్మవారు బాలా త్రిపురు సుందరి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. దేశి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీల వారు మండలాను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



# కురవి ఆలయంలో దేవి నవరాత్రులు ప్రారంభం

కురవి, అక్టోబర్15, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీర భద్రస్వామి ఆయలంలో దేవి నవ రాత్రి ఉత్సవాలను ఆలయ ఈవో సత్య నారాయణ ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రతిష్టించి పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కలిష స్థాపన నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో దంపతులకు ఆలయ సాంప్ర దాయం ప్రకారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 22న దుర్గాష్టమి సందర్భంగా చండిహోమం, 23న విజయదశమిని పురస్కరించుకొని శమీ పూజా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, రెడ్యాల శ్రీనివాస్, దుస్సకంటి విజయ్‌కుమార్, టి.పుణ్యమూర్తి, దేవరుప్పల శివుడు, అభిలాష్, ఆలయ సిబ్బంది రవి, సమ్మయ్య, జగన్, మహేష్, తిలక్, నవీన్, పలువురు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కురవి బస్టాండ్ సెంటర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**-మొద్దులగూడెంలో..**

కాగా మండలంలోని మొద్దుల గూడెంలో దేవినవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బొడ్రాయి సెంటర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గండు వెంకటమల్లు, నరహరి, కొత్త వీరన్న, శ్యామల అశోక్, గాడిపెల్లి వీరన్న, శ్రీనాథ్, రాసమల్ల భరత్, కార్తీక్, మల్లయ్య, వీరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కేసిఆర్ ఎన్నికల మెనిపెస్టో

నర్సింహులపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టో రైతులకు ప్రాధాన్యత కల్పించడంతో అండగా ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. ఆదివారం కేసిఆర్ ప్రవేశపెట్టిన మెనిపోస్టో అన్ని వర్గాల ప్రజలకు అమోదయోగ్యంగా ఉందని మండల పార్టీ అధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టోను ఇంటింటికి తీసుకెళ్తు విస్తృతప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ మదుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, ఎంపి టీసిలు మదు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే సీతక్క

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి, రమణక్కపేట గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ అమ్మ రమక్క మృతి చెందారని తెలిసి ఆదివారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆమె స్వగృహం వద్దకు వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో దేవినవరాత్రుల వేడుకలు ప్రారంభం

నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలో ఆదివారం దేవినవరాత్రుల వేడుకలు ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని రత్నవరం గ్రామంలో హరిహరక్షేత్రంలో చేపట్టిన దేవినవరాత్రుల వేడుకల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో అలంకరణ చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో వేడుకలను తిలకించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. నడిగూడెం, చాకిరాల, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, రామాపురం, తదితర గ్రామాల్లోఈ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ప్రవళిక మరణంపై కొవ్వొత్తుల ర్యాలీ

మునగాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆత్మహత్యకు పాల్పడ్డ మర్రి ప్రవళిక మరణంపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం ప్లైఓవర్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించి బ్రిడ్జి నందు సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అద్యక్షులు కోటా మన్మదుడు, జనసేన మండల అద్యక్షులు బాదే అంజి, మండల బీఎస్పీ నాయకులు రామకృష్ణ, రామకృష్ణ, చిట్టిబాబు, నవీన్, పండు, జ్యోతి బస్, సైదిబాబు, గోపి, నరేస్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు



మునగాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

మండలంలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆదివారం ఘనంగా ప్రారంభమైనవి, ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాలను బాణాసంచా కాలుస్తూ డపుకు వాయిద్యాల మద్య వేదికల వద్ద ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో ఉత్సవాల్లో బాగంగా మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవినవరాత్రులు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:

దేవినవరాత్రి ఉత్సవాలను హాలియా మున్సిపాలిటీలో అదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వయంభూ వెంకటేశ్వరస్వామి అలయంలో, బొడ్రాయిబజార్‌లో నవగణపతి యూత్ అధ్వర్యంలో, రామా లయంలో, శివాలయంలో, సాయిమందిరంలో అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో కేసీఅర్ దళం జిల్లా అధ్యక్షులు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, తేలపోలు శేఖర్, సక్రునాయక్, నవగణపతి యూత్ సభ్యులు జిల్లబోయిన విజయ్, పిల్లి వెంకట్, సురభి హరిబాబు, శంకర్, కరెండ్ల నర్సింహా, బుర్రి సందీప్, కళ్యాణ్, పెంచలయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు టైం పాఠశాల విద్యార్థిని ఎంపిక

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:



అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గీత ఎంపికైంది. ఈనెలలో మహబూబ్‌నగర్‌లో జరగబోయే పోటీలలో ఉమ్మడి నల్లగొండ జట్టు నుంచి గీత పాల్గొనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డిలు తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల పీఈటీలు చంద్రశేఖర్, పరమేష్, శ్రవణ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి

బీబీనగర్, అక్టోబర్ 15 పభాతవార్త



భువనగిరిలో నేడు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డిలు కోరారు. మండల కేంద్రంలో ఆశీర్వాద సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి సభ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ పాల్గొంటారని, మూడో సారి భువనగిరిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి పైళ్ల శేఖర్‌రెడ్డిని అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రాచకొండలో సత్తి భవాని మాత ప్రతిష్ట

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాలో శ్రీ సత్య భవాని మాత దేవస్థాన ప్రతిష్టా కార్యక్రమాన్ని ఆదివారం కాట్రోతు దీప్లా, మగ్రులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ హిమాలయ గురు మురళీకృష్ణ, రాచప్ప సమితి అద్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్‌లు పాల్గొని త్రప్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞం , హోమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కాట్రోతు శ్రీను, గణేష్, జగన్ తదితరులున్నారు.

# దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ప్రారంభం



చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి ఉత్సవాల సందర్బంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కృష్ణ, కుసుమ, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, పోలోసు శ్రీధర్‌బాబు, క్కులక నర్సింహా, బోనగిరి శ్రీనివాస్, వర్కాల రవి, చింతల తిరుమల్‌రెడ్డి, ఊడుగు రమేష్, గంగాపురం శ్రీనివాసులు, చింతకింది సంపత్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మామిడి శివ కుమార్, మునుకుంట్ల రమేష్‌గౌడ్, పోఓజు మారయ్యాచారి, పెద్ది సుధాకర్‌శర్మ, కిషోర్‌శర్మ తదితరులున్నారు.




# సిఐటియు కార్యాలయం ప్రారంభం



గుండాల, అక్టోబరు 15 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయాన్ని ఆదివారం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రారంభించారు. ముందుగా సిఐటియు జెండాను శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు మండల కన్వీనర్ వజ్జ సుశీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భాస్కర్, రమలు వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధనలో స్కీం వర్కర్లు అనేక పోరాటాలు చేసారని ఆవా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయితీ కార్మికులు అనేక సమ్మెలుచేసినా వారికి కనీస వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికలు వచ్చిన నేపధ్యంలో వీరిని పర్మినెంట్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టాలని వారు డిమాండ్ చేసారు. స్కీం వర్కర్లలో వంత శాతం మహిళలే ఉన్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేత వరకు పోరాటాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేశ్, పద్మ, బ్రహ్మచారి, సారమ్మ, అబ్దుల్‌నబీ, శ్రీనివాస్, పూలమ్మ, కౌసల్య, పార్వతి, వరలక్ష్మి, సునిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కరస్పాడెంట్ కొమ్మినేనికి అవార్డు



కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల శ్రీసాయి వివేక భారతి స్కూల్ కరస్పాడెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావుకి ఆదివారం అవార్డును అందజేశారు. శ్రీనివాస రామానుజన్ పౌండేషన్ 20వ, వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ అవార్డును కొమ్మినేని



వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మీ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించి సేవలను కొనియాడి జ్ఞాపకను అందజేశారు. కొమ్మినేనికి అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారితల్లిదండ్రులు, గ్రామస్తులు, మండల వాసులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, జిల్లా కో ఆర్డినేటర్ దాసరి రమేష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్టాపన

చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో శ్రీశ్రీశ్రీ పిరంగిపురం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు ఆదివారం హోమం, దాన్యవాది వాసము, పుష్పాది వాసము, ఫలాది వాసము, శెయ్యది వాసము కార్యక్రమాలను వేద పండితులు అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బండమీది మల్లేశం, ఎ ర్రగోని నర్సింహా, దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్, శివప్రసాద్, ముద్దం సుమిత్ర సత్తయ్య పాల్గొన్నారు.

## వైరా మండలంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

*వైరారూరల్,క్టోబర్15,ప్రభాతవార్త:*

వైరా మండలంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ అన్ని గ్రామపంచాయతీల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆలయాల్లో చర్చిల్లో, మసీదుల్లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పలు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం ప్రారంభాన్ని గొల్లెనపాడు గ్రామంలో మేడూరు రామారావు, కిలారి శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు కలిసి మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామగ్రామాన పర్యటిస్తున్న బిఆర్ఎస్ నాయకఉలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కెసిఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిరిపురం, పుణ్యపురం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం, గన్నవరం గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ గెలుపునకు కృషి చేయాలి: పరికపల్లి

*కొణిజర్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:*

కాంగ్రేస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల పరిధిలోని చిన్నమునగాల గ్రామంలో శనివారం జరిగిన కాంగ్రేస్ పార్టీ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చిన్నమునగాల గ్రామంలో ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పరికపల్లిల మాట్లాడుతూ ఈ 9 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని, ఇది ప్రజాస్వామ్య పాలనలా కాకుండా నియంత పరిపాలన జరిగిన ప్రభుత్వంలో దళితులకు చాలా అన్యాయం జరిగిందని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం పేదవాడు నివసించడానికి సరైన



నివాసాన్ని కూడా ఏర్పాటు చేయలేకపోయిందని, రాష్ట్రంలో ప్రతి పేదవాడికి దళితబంధు ఇస్తామని ఆశచూపించి దానిని కూడా సమర్ధవంతంగా నెరవేర్చకఉండా దళితుల మధ్య చిచ్చురేపి దళితబంధుని దగాబందుగా మార్చిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలు ఇవ్వడమే కాని వాటిని నెరవేర్చే యోచనలో లేదని ఇప్పటికైనా ప్రజలు మేల్కొని తమ యొక్క అమూల్యమైన ఓటును చాలా జాగ్రత్తగా ఆలోచించి కాంగ్రేస్ పార్టీకి వేయాలని, బిఆర్ఎస్ పార్టీకి స్వస్తి చెప్పి



ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని కోరి ఈ సమావేశానికి అత్యధికంగా హాజరైన చిన్నమునగాల నుండే బిఆర్ఎస్ పతనం మొదలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమునగాల సర్పంచ్, కాంగ్రేస్ పార్టీ నాయకుడు పరికపల్లి శ్రీను, చిన్నమునగాల కాంగ్రేస్ నాయకులు పూనాటి బాబు, పాపగంటి చిన్నబాబు, పాపగంటి నాగభూషణం, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బెస్ట్ యూత్ అవార్డు అందుకున్న పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్

*కొణిజర్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:*

ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న కొణిజర్ల మండల పరిధిలో గల పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్‌కి ఆదివారం శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు బెస్ట్ యూత్ అవార్డు ఇవ్వడం జరిగిందని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ తెలిపారు. ఈ అవార్డును శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇన్‌కామ్ ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ ఐఆర్ఎస్ చేతుల మీదుగా తాటిపల్లి సుధీర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా రామానుజ ట్రస్ట్ వారు మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలకు ఈ అవార్డు ఇస్తున్నట్లు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మా అమరేష్ తెలియజేశారు. అనంతరం జీవన్‌లాల్



మాట్లాడుతూ వివిధ యూత్ సభ్యులు అందరూ కూడా ఫ్రెండ్స్ యూత్ వారిలాగా సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సంస్థ కోఆర్డినేటర్ దాసరి రమేష్, టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సిఈవో కోఆర్డినేటర్ కొమ్మిన్ని కిషోర్, మేడా మోహన్‌రావు, మేడా నర్సింహారావు, సయ్యద్ మీరాసాహెబ్, గుత్తా మురళి, కేసర సీతారామిరెడ్డి, మాచర్ల ఉదయ్, మేడా ఉపగ్న, అడపా వర్షిత, మేడా నూతనశ్రీను, ఎనగంటి నరేంద్రకుమార్, షేక్ హైమద్‌పాషా, కొండా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ గెలుపు కోసం పూజలు

*కొణిజర్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధిగా ఆదివారం ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా బిపామ్ అందుకోనున్న సందర్భంగా ఎమ్మెల్యేగా మదన్‌లాల్ ప్రత్యేక మెజారిటీతో గెలుపొందాలని కొణిజర్ల మండల పరిధిలోని వివిధ దేవాలయాల్లో పలువురు బిఆఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహింంచాఉ. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చూడాలని, అదేవిధంగా మదన్‌లాల్‌ను ఎమ్మెల్యేగా అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి ప్రజలకు ఉన్నత పాలన అందించాలని వివిధ



దేవాలయాల్లో పూజలు నిర్వహించి ఆ దేవుణ్ణి వేడుకున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పూజలు నిర్వహించిన వారు కొణిజర్ల, చిన్నమునగాల, తనికెళ్ల, తీగలబంజరతో పాటు వివిధ గ్రామాల్లో దేవాలయాల్లో ఆయా గ్రామాల నాయకులు, పూజలు నిర్వహించారు.




## పేటలో బిఆర్ఎస్ శ్రేణులసంబురాలు





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మానిఫెస్టోం ప్రకటించడం మరియు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు బిఆర్ఎస్ పార్టీ తరపున సిఎం కెసిఆర్ బిఫామ్ ఇవ్వడంతో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బాణసంచా కాల్చుతూ సంబురాలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస నివాళులు అర్పించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాలు దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ముఖ్యమంత్రికెసిఆర్ ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు రాంబాబు, మోహన్‌రెడ్డి, చంద్రమోహన్, సంకా ప్రసాద్, బజారయ్య, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, రామాలయం వద్ద, మండలంలోని గుర్రాలచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు జరిపారు. కాగా వివిధ రూపాలలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లక్ష్మిదేవి అవతారంలో, వేదాంతపురం ఆలయంలో బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాగా సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ ఆట పాటలను ఘనంగా నిర్వహించారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*మరిపెడ, అక్టోబర్15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని బి.ఎస్.పి జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై ప్రవళిక ఆత్మహత్యను నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా సిఎం కేసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్‌పి అధికారంలోకి వస్తే ప్రజలకు ఉచిత వైద్యం, విద్య, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్, కృష్ణమూర్తి, రంజాన్, యాకయ్య, చైతన్య, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.




# మాదారంలో మదన్‌లాల్ గెలుపునకు పూజలు





**కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయం సాధించాలని కోరుతూ మండల పరిధిలోని మాదారం డోలమైట్ టౌన్ షిప్‌లో గల వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం పూజారి సురేష్‌శర్మ గోత్రనామారచ్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ... తన హాయాంలో వైరా నియోజకవర్గాన్ని ఎంతో అభివృదిదన చేసిన మదన్‌లాల్ గెలుపు కోసం ఆ ముక్కంటికి ప్రత్యేక పూజలుచేసి బోలా శంకర్‌ని ఆశీస్సులు తీసుకోన్నారు. అనంతరం మాదారం గ్రామంలో గల ప్రభు యేసు మందిరంలో పాస్టర్ తన్నీరు మధుసూదన్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేసే నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో కిలారి వెంకటేశ్వర్లు, నాగళ్ళ సీతయ్య, తన్నీరు వీరయ్య, సాయిని రామకోటయ్య, అజ్మీర రవి, బర్మావత్ కోటి, బానోతు లాలు, పాయం మునీందర్, పిల్లలమర్రి వెంకటేష్, బాను, ఢబర్మావత్ బద్రు, బానోత్ కోటి, అజ్మీర సురేస్, దేవా శివ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లిలో ఆదివారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. కారేపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారి మండల బీఆర్ఎస్ పార్టీ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పూజారి నాగసాయిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పిల్లి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి దంపతులతో పాటు



ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు బాలాత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.









పలువురు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు ఊరేగింపుగా బయటు దేరివెళ్ళి పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్దలతో నవరాత్రి ఈ అలంకరణ గురించి పూజారి వివరిస్తూ బాలా త్రిపురసుందరి ఆవిర్భావం గురించి మనకు బ్రహ్మాండ పురాణంలో లలితా సహస్రంలో కూడా మనకు కనిపిస్తుంది. భండాసురుడు అనే రాక్షసునకు 30మంది పిల్లలు, వీళ్ళందరు ఆవిద్యా వృత్తులకు సంకేతం. హంసలచే లాగబడుతున్న కన్యక అనబడే రథం పై వచ్చి 30మంది భండాసుర పుత్రులనూ సంహరించింది. ఆ అసురులు సామాన్యులు కారు. ఇంతకు పూర్వం యుద్దాలలో ఇంద్రిద్రి దేవతలను గడగడలాడించిన వారు. అంత భయంకరమైన వారు. వారందరినీ ఒక్కతే కేవలం ఒక్క అర్ధచంద్ర బాణంతో సంహరించిందని పురాణాలు చెబుతున్నాయి. బాలగా కనబడతున్న శక్తి ఏమి తక్కువ కాదు. బాల ఆరాధన ప్రాణశక్తి ఆరాధనగా చెప్పబడుతుంది. హంసల రథం అమ్మది. హంసలు అంటే శ్వాసకు సంకేతం. ప్రాణశక్తిని అక్కడ హంసగా పోలుస్తారు. ఆ విధంగా అమ్మవారి ఆరాధనలో ఈ ప్రాణశక్తిని మూల ప్రాణశక్తిని ఆరాధించడమే బాలారాధనగా పిలవబడుతుందన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

# బంజరాల ఆశీస్సులతో వైరా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా

### బంజరా జేపీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూక్యా దేవిలాల్ నాయక్



**కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని బంజారా జేపీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూక్యా దేవిలాల్ నాయక్ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం రేలాకాయపల్లి గ్రామంలో బంజారా నాయకులను కలుసున్నారు. ఈ సందర్భంగా దేవిలాల్‌నాయక్ మాట్లాడుతూ.... గిరిజన రజర్వేషన్లను 10శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన బిల్లు పెండింగ్‌లో ఉండటం వలన గిరిజనులు నష్టపోతున్నారన్నారు. జీవో నెంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టివేయటంతో ఏజన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న రాజీకయ పార్టీలు పట్టించుకోవడం లేదని దేవిలాల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ స్దానికులకు టిక్కెట్ ఇవ్వకుండా ఇతర నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు టిక్కెట్ కేటాయిస్తే స్దానికుడిగా గత పదేళ్ళగా బంజారాలకు సేవచేస్తున్న నేను పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా వైరా నియోజకవర్గంలో నామినేషన్ వేసినట్లు తెలిపారు. ప్రత్యేక పరిస్దితుల్లో ఇండిపెండెంట్ అభ్యర్ది రాములు నాయక్ కోసం నామినేషన్ ఉపసంహరించుకొని రాములు నాయక్ గెలుపుకోసం కృషి చేశానన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకునిగా నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో అండగా ఉంటున్నానని దేవిలాల్ నాయక్ అన్నారు. వైరా నియోజకచవర్గంలో అత్యధికంగా లంబాడా ఓట్లు ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించాలని దేవిలాల్ నాయక్ బంజారా సమాజాన్ని కోరారు.

## భారీ మెజార్టీతో మదన్‌లాల్‌ను గెలిపించాలి



**కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ని ముచ్చటగా 3వసారి ముఖ్యమంత్రిని చేయాలని మండల అధ్యక్షుడు ఉమాశంకర్, 10వ వార్డు సభ్యులు గౌసుద్దీన్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైరా అభ్యర్ధిగా బానోత్ మదన్‌లాల్‌కు సీఎం కేసీఆర్ బీఫామ్ ప్రకటించడంతో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో పార్టీ నాయకులు మండల మైనార్టీ సంఘం నేత ఎస్‌కె గౌసిద్దీన్, డొంకెన రవీందర్‌ల ఆధ్వర్యంలో బాణాసంచాలు కాలుస్తూ నేతలు ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని సైతం మొదలు పెట్టి ఓటర్లను అభ్యర్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... వైరా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేసి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, డొంకెన రవీందర్, గౌసుద్దీన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, జువ్వాజి శ్రీనివాస్, ఎంపీటీసీ జడల వసంత, అనిఫ్, శ్రీనివాసరావు, భూక్య చందు, కళ్యాణ్, షఫీ, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ట్రస్ట్ చైర్మన్ సిబ్బంది



**కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండలం కోట మైసమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం దసరా ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను పర్చా అనంతరామయ్య ట్రస్ట్ చర్మన్ ఫర్సా పట్టాబి రామారావు ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. నవరాత్రి ఉత్సవాలు ముగిసిన రోజున కోట మైసమ్మ జాతర ప్రారంభమవుతుంది. 5రోజుల పాటు నిర్వరామంగా ఈ జాతరకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు మాట్లాడుతూ.... నవరాత్రి ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని భారీ సంఖ్యలో మహిళలు తరలిరావాలిన కోరారు. భక్తులకు మౌలిక సదుపాయాలు సమకూర్చుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కొండకింది వేణుగోపాలచార్యులు, అర్చకులు కొత్తలంక కైలాస్శర్మ, సాయిరాంశర్మ, ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచు బానోత్ బస్సీలాలన, జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్‌చౌహాన్, లలిత సాయి, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో బిఆర్ఎస్ సంబరాలు

**కొణిజర్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కొణిజర్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వై.చిరంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని, ప్రతిఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు



*సత్తుపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ అధినేత్రి, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా మేనిఫెస్టోని ప్రకటించి రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదింటికి భీమా పథకం కింద రూ. 5 లక్షలు, ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం పంపిణీచేస్తామని చెప్పడం, ప్రతి పేదింటి మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫా చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్నటువంటి ఆసరా ఫించన్లు రూ. 5 వేలు, వికలాంగులక రూ. 6 వేలు పెంచడం అభాగ్యులకు ఆర్థిక భరోసానివ్వడమే అని ఆయన ఉద్ఘాటించారు. రైతులకకు పెట్టుబడి సాయంకింద రూ. వేలు పెంచడం కూడా మరో సారి రైతాంగం పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి ఇది ఉదాహరణ అని వివరించారు. బీఆర్ఎస్ మేనిఫోస్టో రైతులను, మహిళలను, అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని పథకాలు ప్రకటించడం పట్ల కేసీఆర్ కార్యదక్షతను తెలియజేస్తుందని అన్నారు. కాగా ఆదివారం హైదరాబాద్‌లో కెసిఆర్ చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్నట్లు సండ్ర తెలిపారు.

## గ్రాండ్ ఫెస్టివల్ ప్రారంభించిన ఆర్టీసి డిఎం



*సత్తుపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

రానున్న పండగలు దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి, పండుగలను చాలెంజ్‌గా తీసుకొని ప్రయాణికులను వారి స్వగ్రామాలకు క్షేమంగా చేరవేస్తూ సత్తుపల్లి ఆర్టీసీ సంస్థ అభివృద్ధివైపు నడిపించాలని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. ఆదివారం ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో ఆవరణలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ లోగో తో కూడినటువంటి జెండాను డిఎం రాజ్యలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2015 అక్టోబర్ నుండి 2024 జనవరి వరకు 100 రోజుల టిఎస్. ఆర్సీసీ పండుగ అని, ఈ పండుగ రోజులలో ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ అత్యధిక ఆధాయం సత్తుపల్లి డిపోకు అర్జించే విధంగా ఉద్యోగులంతా సమిష్టి కృషి చేయాలని కోరారు. అభి నహి తో కబి నహి, బస్ బరో అనే నినాదంతో ఉద్యోగులంతా పని చేయాలని డిపో బంగారు భవిష్యత్ మీ పైనే ఆధారపడి ఉందని అన్నారు యాజమాన్యం ఇటీవల ప్రవేశ పెట్టిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌ను కూడా విజయవంతం చేయాలని ఆమె కోరారు. శబరిమలై భక్తుల సౌకర్యం సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు ఎవరికైనా బస్సులు కావాలంటే డిపోలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. ఎఫ్. సాహితి, టిఐ -2 విడి రెడ్డి, టిఐ -3 సుబ్బారావు, ఏడీసీలు బాలస్వామి, వెంకటయ్య, కాంతారావు, తిరుపతయ్య,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండెపోటుతో కౌన్సిలర్ భర్త స్వామి మృతి

*చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండోవార్డు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి భర్త, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల స్వామిగౌడ్(48) ఆదివారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ది గ్ర్భాంతిని వ్యక్తం చేస్తూ కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సండ్రకు బీ ఫాం ఇవ్వటం పట్ల కల్లూరులో సంబరాలు



*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించటం పట్ల, సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ఖరారు చేస్తూ పార్టీ బీ ఫారం అందజేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జట్పి మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, రాచమళ్ళ నాగేశ్వరరావు, చారుగుండ్ల సందీప్, కాటేపల్లి రజనీకాంత్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ది బెస్ట్ కరస్పాండెంట్‌గా ఏగుపాటి



*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

శ్రీ శ్రీనివాస రామానుజన్ 20వ వార్షికోత్సవం, అంత ర్జాతీయ ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన ఎస్ ఆర్ఎఫ్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమంలో స్థానిక సెంచరీ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావును ది బెస్ట్ కరస్పాండెంట్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిరథ మహారథులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం...


*కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*




కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని నాయక్‌తండా గ్రామానికి చెందిన లకావత్ రాంబాబు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెలుతుండగా అనుమానం వచ్చి తనిఖీ చేయగా అతని వద్ద 15మద్యం బాటిళ్ళు దొరికినవి. వాటని స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ సుమారు రూ.2,300లు ఉంటుందని, అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ఆదివారం తెలిపారు.

## ఆర్టీసీ బస్సుల్లో పోలీసులు విస్తృత తనిఖీలు

*కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్తలింగాల, కామేపల్లి, ముచ్చర్ల క్రాస్ రోడ్‌ల వద్ద కామేపల్లి ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సులలో పోలిసులు విస్మృత తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల సందర్బంగా ఆర్టీసీ బస్సులలో తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించుటలో భాగంగా ముందు జాగ్రత్త చర్యగా బస్సులలో తనిఖీలు చేశారు.




## మేనిఫెస్టో అదిరే...

**- వియం. బంజర్ రింగ్ సెంటర్లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**



*పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించటం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, రైతులు, యువకులు సంబరాలు జరుపుకుంటున్నారు. ప్రతపక్షాలు అదిరిపోయేలా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం తెలంగాణ సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందంటూ ఆదివారం వియం. బంజర్ రింగ్ సెంటర్లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. దీంతో పెనుబల్లి మండల వ్యాప్తంగా కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాలు కేసీఆర్‌కు జేజేలు పలుకుతున్నారు. ఇలాంటి మేనిఫెస్టో తెలంగాణ వ్యాప్తంగా ఎన్నడూ ప్రకటించలేదని, ఇది చారిత్రాత్మక నిర్ణయం అని అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉన్నాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, లక్కినేని వినీల్, నరుకుళ్ళ సత్యనారాయణ, తేజా తావూ నాయక్, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, తడికమళ్ళ తాతారావు, ప్రకాష్, మొగిలిపువ్వ వెంకటేశ్వరరావు, మల్లెల సతీష్, నాగేశ్వరరావు,మల్లెలశ్రీను పాల్గొన్నారు.

## మిట్టపల్లిలో కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం



*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలకు ఎంతో లాభం చేకూరనుందని, ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తుండగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, ఐఎన్ టియూసి అధ్యక్షుడు చిత్తలూరి రమేష్, హుస్సేన్ నాయక్, మువ్వా రోశయ్య పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



స్థానిక కోట మైసమ్మ ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సండ్ర వెంకట వీరయ్యకు బీ ఫాం అందజేయటంతో పాటు మేనిఫెస్టోను ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం మండల కేంద్రమైన తల్లాడలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల కమిటి అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేసీఆర్, సండ్రలకు అనుకూలంగా నినాదాలు చేశారు.

# 37సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గడిచిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందోత్సవంలో సమ్మేళనం



తిరుమలాయపాలెంజ/కూసుమంచి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత బాల్యమంతా స్కూల్లోనే గడుస్తుంది. అలాంటి బాల్య వయస్సులో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 37సంవత్సరాల తర్వాత ఒకచోట ఏకమై వారి మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో ప్రేమ అభిమానాలతో చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటూ పలకరించుకుంటూ వారి అనుభవాలను ప్రస్తుతం ఉన్న వారి పరిస్థితిని ఒకరినోకరు తెలుపుకుంటూ ఎంతో ఆనందంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కూసుమంచి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో 85,86వ సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు అంత ఏకమైయ్యారు. 37వ సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులు కలవటం వారి మనసులో ఉన్న భావాలను ఒకరినొకరు పంచుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు. మొదట అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎంతో ఘనంగా సన్మానించిన అనంతరం ఒకరినోకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి చదివిన విద్యార్థులు కుటుంబంతో సహా హాజరై సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, విశాలాక్ష్మి, పీఈటి సత్తిరెడ్డి, క్రాఫ్ట్ టీచర్ బుచ్చిరెడ్డి, విద్యార్థులు డివి రమణ, ఏ వీరస్వామి, జి దుర్గయ్య, బానోతు రాంబాబు, కూరపాటి సుధాకర్, ఏ వెంకటేశ్వర్లు, సీహెచన రమేష్, వెంకయ్య, భగవాన్‌దాస్, శ్రీనివాస్‌రెడ్డి, పప్పుల శ్రీనివాసరావు, అంతోటి వెంకన్న, వెంగళరావు, నర్సింహారావు, మందులు వీరస్వామి, మందుల ఎల్లయ్య లతా, రాదా, సావిత్రి, సులోచన, తదతరులు పాల్గొన్నారు.




## కందాళ సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

రాయగూడెం గ్రామంకు చెందిన పలువురు టిడిపి ముఖ్యనాయకులు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో ఆదివారం ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో టిడిపి పార్టీకి చెందిన నేలకొండపల్లి మండల మాజీ ఎంపిపి తీగ వెంకటేశ్వర్లు, రాయగూడెం గ్రామ టిడిపి అధ్యక్షుడు దేగల రోషయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి బోయిన బలరాం తదితరులు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, ఎస్‌కే.హుస్సేన్, మారగాని పద్మారావు, అనగాని నర్సింహరావు, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుమాధారంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

చెరువుమాధారం గ్రామం నందు అంకమ్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ప్రారంభమైనాయి. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు పగిడిపత్తి శ్రీను, గ్రామ పెద్దలు ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆకుల శేఖర్, పరిమి రాంబాబు, బాడిస రవికుమార్, మారుతి కోటి, గుండ్ల విజయ్, అంకమ్మ యూత్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్ చేతుల మీదుగా బిఫామ్ అందుకున్న బానోతు మదన్‌లాల్

వైరా రూరల్, అక్టోబర్15,ప్రభాతవార్త:



వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ ఆదివారం హైదరాబాద్‌లో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మదుగా బిఆర్ఎస్ పార్టీ బిఆఫమ్ అందుకున్నారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, కెటిఆర్‌కు, ఇతర మంత్రులకు, ఎంపిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

ష ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేయుటకు బి-ఫామ్ ఇవ్వడంతో కామేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు,అనుబంధ సంఘాల బాధ్యులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు అంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, గుడివాడ శ్రీనివాసరావు, మేదర శ్రీనివాసరావు, ముప్పాల రాము, మంచాల వెంకన్న, కొమ్మినేని శ్రీను, శంకర్, కృష్ణయ్య, చిప్పలపల్లి పుల్లయ్య,కామ వెంకన్న,వేల్పుల విజయ్,కన్నమాల వెంకన్న,జావీద్,మాగంటి సందీప్,ముత్యం రామకృష్ణ,బి.కృష్ణ,దోమల బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## బి-ఫామ్ అందుకున్న హరిప్రియనాయక్‌కు శుభాకాంక్షలు తెల్పిన ధనియాకుల

కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బి-ఫాంను అందుకున్న సందర్భంగా బానోత్ హరిప్రియ నాయక్‌కు కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు ఆదివారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హరిప్రియ నాయక్ గెలుపు తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బానోత్ హరిసింగ్ నాయక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి సముచిత స్థానం

మరిపెడ, అక్టోబర్15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు సిఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తూ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం కేసిఆర్ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై బాణసంచా పెలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## వైరాలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



వైరా రూరల్, అక్టోబర్15,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో పరిధిలోని 20 వార్డుల్లో ఆదివారం వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం 20 వార్డుల్లో ఉన్న పూజలు నిర్వహించి ప్రార్ధనలు నిర్వహించి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మద్దెల రవి మాట్లాడుతూ వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థ బానోతు మదన్‌లాల్ గెలుపు ధ్యేయంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతిఒక్కరిని కలిసి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి బానోతు మదన్‌లాల్‌ను గెలిపించే విధంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. వైరా నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్న కెసిఆర్ సంక్షేమ పథకాలు ఆగకుండా ముందుకు పోవాలన్నా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కావాలని, వైరా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బానోతు మదన్‌లాల్ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ మేనిఫెస్టోకు ప్రజల నుండి స్పందన: బానోతు మదన్‌లాల్

వైరా రూరల్, అక్టోబర్15,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ మేనిఫెస్టో చూసి తెలంగాణ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటానడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మేనిఫెస్టో సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించారని ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. ఆసరా పింఛన్‌లు రూ.5016పెంపు, దివ్యాంగులకు రూ.6016లకు పెంపు, రైతుబంధు రూ.16వేలు పెంపు, అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు 400 గ్యాస్‌సిలిండర్, సన్నబియ్యం అందించడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముందుకి ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకురాబోతున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి మేనిఫెస్టో విడుదల చేసిన కొద్దిసేపటికే ప్రజలనుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రజలు మరల అండా ఉండాలని కోరారు.

## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారావ ుచ ంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉద యమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవా యిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయా నికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణ ంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## భద్రాద్రి దేవస్థానంలో శరన్నవరాత్రోత్సవాలు

**-మొదటి రోజు ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు**

**-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు**



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా ఆదివారం మొదటి రోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఆదివారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.



## గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ ప్రారంభించిన ఆర్టీసీ డిఎం రామారావు

భద్రాచలం అర్బన్,ప్రభాతవార్త:

ఆర్టీసీ ఉద్యోగులు దసరా, దీపావళి క్రిస్మస్, సంక్రాంతి పండుగలను చాలెంజ్‌గా తీసుకుని ప్రయాణికులకు వారి స్వగ్రామాలకు క్షేమంగా చేరవేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని భద్రాచలం డిపో మేనేజర్ వి.రామారావు ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. ఆదివారం ఎండి.సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో ఆవరణలో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ లోగోతో కూడిన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.. 2023 అక్టోబర్ 15 నుండి 2024 జనవరి 22 వరకు వందరోజుల టిఎస్ ఆర్టిసి పండుగ అని, ఈ పండుగ రోజులలో ప్రయాణికులకు శుభవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ అత్యధిక ఆలయాన్ని అర్జించే విధంగా ఉద్యోగులందరూ కూడా సమిష్టి కృషితో పనిచేసి పండుగ ప్రయాణికులను క్షేమంగా లాభంగా వారి వారి స్వగ్రామాలకు చేర్చాలని ఆమె సూచించారు. అభి నహితో కబీ నహి బస్ బరో అనే నినాదంతో ఉద్యోగులందూ పనిచేస్తూ సంస్థ బంగారు భవిష్యత్తుపై బాటలు వేసుకునే విధంగా ప్రయత్నించాలని కోఆరు. యాజమాన్యం ఇటీవల ప్రవేశపెట్టిన అన్ని ఛాలెంజ్‌లను విజయవంతం చేసిన విధంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌ను కూడా విజయవంతం చేయాలని కోరారు. శబరిమలై భక్తులకు సౌకర్యం సూపర్ లగ్జరీ బస్సులను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు ఎవరికైనా బస్సులు కావలసినచో భద్రాచలం డిపోలో సంప్రదించవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ గౌతమి, స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు, ఏడిసీలు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మ్యానిఫెస్టోతో విపక్షాల గుండెలు గుబేలు

**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇస్తా**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఒక ఒడ్డుకు చేర్చిన సీఎం కేసీఆర్ భవితకు కలకాలం ఎదురే లేని బంగారు బాటలేసేందుకు జన మ్యానిఫెస్టోను ప్రకటించారని, ఆదివారం ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెలు గుబేలుమంటున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫార్మ్ పొందిన పువ్వాడ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, తెలంగాణ ప్రజలకు అంతులేని సంతోషాన్ని కలిగిస్తే, అవకాశవాద, అబద్దాల విపక్షాలకు మాత్రం హర్ట్ స్ట్రోక్‌ను కలిగించిందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కి కనుకగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. నమ్మించి ముంచే, అరుపులు తప్ప అర్హతలేని హామీ లిచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మకపోగా, నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పల్లెల్లో, పట్టణాల్లో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. గులాబీ మ్యానిఫెస్టో ప్రకటన వెలువడగానే, దీపావళి ముందే వచ్చినంత సంబరంగా ఊరూరా టపాసుల మోత మోగిందన్నారు. డిసెంబర్‌లో వెల్లడయ్యే తెలంగాణ ప్రజల తీర్పు, కేసీఆర్ ప్రభంజనాన్ని భారతదేశానికి చాటి చెప్పనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## డెంగ్యూతో బాలిక మృతి

ఆళ్లపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త:





డెంగ్యూతో ఓ చిన్నారి మృతిచెందిన సంఘటన ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం చేటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిలంక గ్రామానికి చెందిన తాటి రవి సునిత దంపతులకు ఇద్దరు ఆడ పిల్లలు. రెండవ కూతురుకి జ్వరం రావడంతో ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసు కుపోగా రక్తపరీక్షల కోసం రక్తం ఇచ్చి సిరప్‌లు తీసుకోని ఇంటికి వెళ్లి మరునాడు13 తారీఖునా వైద్యశాలకు వెళ్లగా లౌలికి డెంగ్యూ అని తేలడంతో రెండురోజులు చికిత్స జరిగి వైద్యశాలనుండి 14 వ తారీకున సాయంత్రం ఇంటికి వెళ్లగా తెల్లవారుజామునా ఆ చిన్నారి పాప లౌలి సీరియస్ కావండంతో తల్లి తండ్రి తన వద్ద ఉన్న ద్విచక్రవాహనంతో మెరుగైనా వైద్యశాలకు కొత్తగూడెం వెళ్తుండగా మార్గమధ్యలో సంపత్‌నగర్ గ్రామం వద్ద ఆ బాలిక మృతి చెందడంతో చేసేది ఏమిలేక తన గ్రామం రాయిలంక తీసుక రావడంతో ఆ గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆ చిన్నారిని చూసి కన్నీటి పర్వతమైయారు.ఆ మాయదారి రోగం డెంగ్యూ ఆ చిన్నారి ప్రాణం గాలిలో కలిపేసింది. మండలంలో డెంగ్యూ మరణాలపై జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. డాక్టర్ రేవంత్ వివరణ కోరగా 12 నుండి 14 తారీకువరకు చికిత్స జరిగిందని ఆ పాప లౌలి బాగానే ఉందని అదేరోజు తెల్లవారుజామునా వైద్యశాలకు తీసుక వచ్చుఉంటే ఆ పాపకి ఆక్సీజన్ పెట్టి 108 వాహనంలో మెరుగైనా వైద్యశాలకు పంపిచేవారిమని అన్నారు.

## మధిర బిఆర్ఎస్ అభ్యర్థిగా లింగాల కమల్‌రాజ్

**- సిఎం కేసీఆర్ నుండి 'బిఫామ్'**

**-మధిరలో 'మేనిఫెస్టో' పై శ్రేణుల హర్షాతిరేకాలు**





మధిర,అక్టోబర్15ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా లింగాలకమల్‌రాజ్‌ను ప్రకటించిన సిఎం కెసిఆర్ ఆ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ బి ఫామ్‌ను అందచేశారు. మధిర నియోజకవర్గంలో పార్టీ ఇంఛార్జ్‌గా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న లింగాల కమల్‌రాజ్ మధిర నియోజకవర్గంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుచేస్తూ, కార్యకర్తల్లో శ్రేణుల్లో బలోపేతం దిశగా ప్రజల్తో మమేకం అవుతూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ నాయకుడు లేకుండా పోవడం, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ఈయన పనితీరుపై నమ్మకం తదితర అంశాల నేపథ్యంలో లింగాల కమల్‌రాజ్‌కు పార్టీ టిక్కెట్ అనివార్యమన్న విషయం ఏడాదిక్రితమే సుస్పష్టమైంది. మధిర నియోజకవర్గంలో గులాబీజెండాను ఎగరేయాలన్న పార్టీ లక్ష్యం మేరకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు సెగ్మెంట్ ఎన్నికల బాధ్యతను అప్పగించడం జరిగింది. కాగా ఆదివారం లింగాలకమల్‌రాజ్ సిఎం కెసిఆర్ చేతులమీదుగా ఆయనకు పాదాభివందనం చేసి బిఫాం అందుకోవడం, పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను అధినేత కెసిఆర్ ప్రకటించడంతో మధిరలోని పార్టీ కార్యాలయం వద్ద శ్రేణులు బాణా సంచా కాల్సి సంబురాలు చేసుకున్నారు. రాష్టం లో మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి రానున్నదని, మధిరలో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనంటూ నినాదాలు చేసారు.